# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 11-10-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 59 పేజీలు:6 వెల: రూ.1/-


## మరో రెండు రోజులు రాష్ట్రంలో వర్షాలు.. ఎల్లో అలర్ట్‌ను జారీ

హైదరాబాద్, అక్టోబర్ 10:: రాష్ట్రంలో రాగల రెండు రోజుల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇవాళ్టి నుంచి మంగళవారం ఉదయం వరకు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

పలుచోట్ల ఉరుములు, మెరుపులతో వర్షాలుపడే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాలతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపలతో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వివరించింది. 13వ తేదీ నుంచి 15వ తేదీ ఉదయం వరకు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ వెల్లడించింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. ఇవాళ ఆదిలాబాద్, కుమ్రంభీం, నిర్మల్, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిశాయి. పలుచోట్ల తేలికపాటి జల్లులు కురిశాయని టీఎస్‌డీపీఎస్ వివరించింది.

# యూపీ మాజీ సీఎం ములాయం సింగ్ యాదవ్ కన్నుమూత



లక్నో, అక్టోబర్ 10: ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ అధినేత ములాయం సింగ్ యాదవ్ (82) కన్నుమూశారు. గతకొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురుగ్రామ్‌లోని మేదాంత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తుదిశ్వాస విడిచారు. వారం రోజులుగా ఆయనను ఐసీయూలో ఉంచి, చికిత్స అందిస్తున్నారు. ములాయం మరణవార్తను ఆయన తనయుడు అఖిలేశ్ యాదవ్ ట్విట్టర్ ద్వారా తెలిపారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా ములాయం మూడుసార్లు పని చేశారు. అలాగే కేంద్రంలో రక్షణ మంత్రిగానూ సేవలందించారు. 1967లో యూపీ శాసనసభకు తొలిసారిగా ఎన్నికయ్యారు. 1939, నవంబర్ 22న ఆయన జన్మనించారు.

సమాజ్‌వాదీ పార్టీ అధినేతగా దేశ రాజకీయాలపై చెరగని ముద్రవేశారు. రాం మనోహర్ లోహియా వంటి మహానేతల మార్గదర్శకత్వంలో రాజకీయ ఓనమాలు నేర్చుకున్న ఆయన.. ఉత్తరప్రదేశ్ ప్రజలు 'నేతాజీ' అని పిలుచుకునేంత ఖ్యాతిని ఆర్జించారు. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగారు. సుదీర్ఘకాలం పాటు యూపీకి సీఎంగా సేవలందించారు. అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో 19 నెలల పాటు జైలుజీవితాన్ని అనుభవించారు.

రాజకీయ జీవితంలో పదిసార్లు ఎమ్మెల్యేగా, ఏడుసార్లు ఎంపీగా గెలుపొందారు. 1977లో తొలిసారిగా మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1980లో యూపీలోని లోక్‌దళ్ పార్టీకి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1992లో సమాజ్‌వాదీ పార్టీని స్థాపించారు. 1989లో తొలిసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. 1993లో రెండోసారి, 2003లో మరోసారి సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. 1996లో మొయిన్‌పురి నుంచి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికై.. యునైటెడ్ ఫ్రంట్ సంకీర్ణ ప్రభుత్వంలో రక్షణ మంత్రిగా పనిచేశారు.

### 27 ఏళ్లకే ఎమ్మెల్యే అయ్యాడు

సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్ ఇవాళ తుది శ్వాస విడిచిన విషయం తెలిసిందే. టీచర్‌గా, రెజ్లర్‌గా కెరీర్‌ను ప్రారంభించిన ములాయం.. ఆ తర్వాత యూపీ రాజకీయాల్లో ఓ మైలురాయిగా నిలిచారు. 1960 దశకంలో మెయిన్‌పురి జిల్లాలో ఓ రెజ్లింగ్ టోర్నమెంట్ జరిగింది. ఆ టోర్నీని వీక్షించేందుకు సోషలిస్టు పార్టీ ఎమ్మెల్యే నాథూ సింగ్ అక్కడకు వెళ్లారు. పొట్టిగా, గట్టిగా ఉన్న ములాయం రెజ్లింగ్ స్కిల్స్‌న చూసిన నాథూ సింగ్ ఇంప్రెస్ అయ్యారు. బలమైన ప్రత్యర్థులను ఈజీగా పడేస్తున్న ములాయం టెక్నిక్స్ నాథూను అట్రాక్ట్ చేశాయి. దీంతో ఆ యువ రెజ్లర్ తనను కలవాలంటూ ఎమ్మెల్యే నాథూ కోరారు. ములాయం చదువుకున్నాడని, స్థానిక జెయిన్ కాలేజీలో టీచింగ్ కూడా చేస్తున్నట్లు తెలుసుకున్న సోషలిస్టు ఎమ్మెల్యే నాథూ సింగ్ మరింత స్టన్ అయ్యారు. ఇక అప్పుడే ములాయం రాజకీయ ప్రస్థానం మొదలైంది. ములాయంను శిష్యుడిగా మార్చుకున్నారాయన. నాథూనే ములాయంకు పొలిటికల్ గురువుగా కూడా మారారు.

1967లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ములాయం మొదటిసారి పోటీ చేశారు. జశ్వంత్ నగర్ నుంచి ఆయన తొలి అడుగు పడింది. 27 ఏళ్ల వయసులోనే ఆయన ఎమ్మెల్యే అయ్యారు. ఇక 1977లో ఆ రాష్ట్రానికి ములాయం తొలిసారి మంత్రి అయ్యారు. 1989లో జనతాదళ్ నేతగా తొలిసారి యూపీ సీఎంగా ములాయం బాధ్యతలు చేపట్టారు. 1991 వరకు అంటే రెండేళ్లు పాటు ఆయన సీఎంగా చేశారు. ఆ తర్వాత జనతాదళ్‌కు గుడ్‌బై చెప్పేశారు. ఆ వెంటనే సమాజ్‌వాదీ పార్టీని స్థాపించారు.

1970 దశకంలో రాజకీయ అనిశ్చితి ఉన్న సమయంలో .. యూపీ రాజకీయాల్లో ములాయం కీలక నేతగా ఎదిగారు. 1990 ఆరంభంలో కుల రాజకీయాలు భీకర స్థాయికి చేరాయి. ఆ సమయంలో ములాయం ఫార్ములా పెద్ద హిట్ అయ్యింది.

సోషలిస్టు ఓబీసీ నేతగా ములాయం రూపాంతరం చెందారు. వెనుకబడిన వారికి రిజర్వేషన్లు కావాలంటూ ఆయన పోరాటం చేశారు. ముస్లింలు-యాదవ్‌ల రాజకీయా ఫార్ములాతో ములాయం సక్సెస్ సాధించారు. 1993లో సమాజ్‌వాదీ పార్టీ అధికారంలోకి రావడానికి ఆ ఫార్ములానే కీలక పాత్ర పోషించింది.

ములాయంను ఆయన మద్దతుదారులు పాపులర్‌గా నేతాజీ అని పిలుస్తుంటారు. 1967, 1974, 1977, 1985, 1989, 1991, 1993, 1996, 2003, 2007లో యూపీ ఎమ్మెల్యేగా ములాయం గెలిచారు. 1989-91, 1993-95, 2003-2007 వరకు ఆయన యూపీ సీఎంగా చేశారు. 1996, 1998, 1999, 2004, 2009, 2014, 2019 సంవత్సరాల్లో లోక్‌సభకు ఆయన ఎన్నికయ్యారు. ఇక 1996-98 వరకు దేశ రక్షణ మంత్రిగా చేశారు.

### ములాయం మృతి పట్ల సీఎం కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి

సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, యూపీ మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ మృతి పట్ల సీఎం కేసీఆర్ తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ కు మూడుసార్లు ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా పనిచేసిన ములాయం తన జీవితకాలం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసమే పని చేశారని కొనియాడారు. ములాయం కుమారుడు అఖిలేష్ యాదవ్, వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ప్రముఖ సోషలిస్టు నాయకులు రామ్ మనోహర్ లోహియా, ప్రముఖ స్వతంత్ర సమరయోధులు రాజ్ నారాయణ్ వంటి గొప్ప నేతల స్ఫూర్తితో ములాయం సింగ్ యాదవ్ రాజకీయాల్లోకి వచ్చారని సీఎం కేసీఆర్ గుర్తు చేసుకున్నారు.

## ములాయం అంత్యక్రియలకు హాజరుకానున్న సీఎం కేసీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 10:: సీఎం కేసీఆర్ రేపు ఉత్తరప్రదేశ్ వెళ్లనున్నారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత ములాయం సింగ్ యాదవ్ అంత్యక్రియలకు హాజరుకానున్నారు. ఆయన పార్థీవ దేహానికి నివాళులు అర్పించనున్నారు. ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ సోమవారం ఉదయం కన్నుమూసిన విషయం తెలిసిందే. ఆయన అంత్యక్రియలు అక్టోబర్ 11న ఆయన స్వగ్రామం సాయ్‌ఫాయ్‌లో నిర్వహించనున్నారు.

ములాయం మృతి పట్ల సీఎం కేసీఆర్ తీగ్ర్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌కు మూడుసార్లు ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా పనిచేసిన ములాయం.. తన జీవితకాలం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసమే పని చేశారని కొనియాడారు. ప్రముఖ సోషలిస్టు నాయకులు రామ్ మనోహర్ లోహియా, ప్రముఖ స్వతంత్ర సమరయోధులు రాజ్‌నారాయణ్ వంటి గొప్ప నేతల స్ఫూర్తితో ములాయం సింగ్ యాదవ్ రాజకీయాల్లోకి వచ్చారని సీఎం కేసీఆర్ గుర్తుచేసుకున్నారు. ములాయం కుమారుడు అఖిలేష్ యాదవ్, వారి కుటుంబ సభ్యులకు సీఎం కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ములాయం సింగ్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి తలసాని

హైదరాబాద్, అక్టోబర్ 10::సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ మృతి పట్ల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్గ్భ్రాంతి వ్యక్తం చేశారు. తన తండ్రి సమానుడైన ములాయం సింగ్ యాదవ్ మృతి వార్త తనను ఎంతో కలచి వేసిందని చెప్పారు. ములాయం సింగ్ యాదవ్ తో, ఆయన కుటుంబ సభ్యులతో ఉన్న సాన్నిహిత్యాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మూడుసార్లు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేశారని, ఎనలేని సేవలందించారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ములాయం మృతితో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందన్నారు. ములాయం సింగ్ యాదవ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు.

**అంత్యక్రియలకు హాజరుకానున్న మంత్రి తలసాని :**

ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ఇటావా జిల్లా సైఫయ్ లో 11వ తేదీన నిర్వహించే మాజీ ముఖ్యమంత్రి, సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపకులు ములాయం సింగ్ యాదవ్ అంత్యక్రియలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుతో పాటు పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా హాజరుకానున్నారు. ముందుగా ములాయం సింగ్ యాదవ్ పార్థీవదేహం వద్ద నివాళులర్పించి అనంతరం అంత్యక్రియల్లో పాల్గొంటారు.

# ఉక్రెయిన్‌పై మిస్సైల్ దాడులు.. కీవ్‌తో పాటు కీలక నగరాల్లో పేలుళ్లు

కీవ్, అక్టోబర్ 10: ఉక్రెయిన్‌పై ఇవాళ రష్యా విరుచుకుపడింది. ఏకథాటిగా మిస్సైళ్లతో దాడి చేసింది. కీవ్‌తో పాటు ఇతర నగరాలపై భీకర దాడులు కొనసాగుతున్నాయి. కీవ్‌లో ఇవాళ జరిగిన దాడిలో 8 మంది మృతిచెందారు. 24 మంది గాయపడ్డారు. ఈ దాడిలో ఆరు కార్లు అంటుకున్నాయి. 15 వాహనాలు ధ్వంసం అయినట్లు ఆ దేశ మంత్రి ఒకరు తెలిపారు.

గత కొన్ని గంటల నుంచి కీవ్‌పై నిరంతరాయంగా మిస్సైల్ దాడులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. భారీ పేలుళ్ల శబ్దాలు ఆ ప్రాంతంలో వణుకు పుట్టిస్తున్నాయి.

రెండు రోజుల క్రితం క్రిమియా బ్రిడ్జ్‌ను పేల్చివేసిన నేపథ్యంలో.. ప్రతీకారంగా రష్యా ఈ దాడులకు దిగినట్లు భావిస్తున్నారు. కీవ్ నగరంపై మిస్సైళ్లు, డ్రోన్లు భీతావాహం సృష్టిస్తున్నట్లు తెలుస్తోంది.

ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై అటాక్ మొదలుపెట్టిన రష్యా.. తొలిసారి కీవ్ సిటీ సెంటర్‌ను టార్గెట్ చేసినట్లు స్పష్టమవుతోంది. లివివ్, డిప్రో, జపోరోజియా నగరాల్లోనూ తీవ్ర స్థాయిలో వైమానిక దాడులు జరుగుతున్నాయి. క్షిపణుల దాడి వల్ల కీవ్‌లో సబ్‌వే రైళ్లను నిలిపివేశారు.

## తీవ్ర పరిణామాలు తప్పవ్.. ఉక్రెయిన్‌కు పుతిన్ హెచ్చరిక

మాస్కో, అక్టోబర్ 10: ఉక్రెయిన్‌లోని రష్యా - క్రిమియాను కలిపే కెర్చ్ వంతెనపై పేలుడు ఘటనపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ దర్యాప్తు అధికారులతో సమావేశం నిర్వహించారు. దర్యాప్తు కమిటీ చైర్మన్ అలెగ్జాండర్ బాస్ట్రికిన్‌తో చర్చించిన పుతిన్.. వంతనపై పేలుడు ఉగ్రవాద చర్యగా అభివర్ణించారు. ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ ఆర్గనైజేషన్ మొత్తం బ్లూప్రింట్‌ను సిద్ధం చేసి.. ఘటనకు పాల్పడిందని ఆరోపించారు. పౌర మౌలిక సదుపాయాలను ధ్వంసమే లక్ష్యంగా దాడికి పాల్పడినట్లు పుతిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

వంతెనపై దాడి వెనుక ఉక్రెయిన్ ప్రత్యేక బలగాల హస్తం ఉందని, ఉక్రెయిన్ టర్కిష్ స్ట్రీమ్ పైప్‌లైన్‌ను పేల్చివేసేందుకు కూడా ప్రయత్నించినట్లు క్రెమ్లిన్ ఆరోపించింది. రష్యా ప్రాంతంలో ఉగ్రవాద చర్యలు కొనసాగితే.. తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించింది. పుతిన్ సోమవారం రష్యా భద్రతా మండలి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో కౌన్సిల్ ఉపాధ్యక్షుడు దిమిత్రి మెద్వెదేవ్ దాడికి కారణమైన ఉగ్రవాదులను హతమార్చాలన్నారు.

ఇదిలా ఉండగా.. ఉక్రెయిన్‌లో రష్యా సైన్యం ప్రారంభించిన భారీ క్షిపణి దాడిని రష్యా ప్రత్యేక సైనిక చర్యలో భాగంగా నిర్వహిస్తున్నట్లు క్రెమ్లిన్ పేర్కొన్నట్లు ఏటీఎఫ్ తెలిపింది. శనివారం రష్యా ? క్రిమియాను కలిపే ఏకైక వంతనపై పేలుడు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఇదే సమయంలో వంతెనపై నుంచి వెళ్తున్న వాహనాలు, చమురు ట్యాంకులలతో పాటు రైళ్లకు మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మరణించిన విషయం తెలిసిందే.

క్రిమియాను 2014లో రష్యా ఆధీనంలోకి తీసుకుంది. ఈ వంతెన ద్వారా ఉక్రెయిన్‌పై జరుగుతున్న సైనిక చర్యలకు సంబంధించి సైనిక సామగ్రిని పంపుతున్నది. ఈ వంతెన కెర్చ్ జలసంధిపై ఉండగా.. ఈ వంతెనను రష్యా అధ్యక్షుడు పుతిన్ 2018లో ప్రారంభించారు. కెర్చ్ వంతెనపై పేలుడు నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు భద్రతను కట్టుదిట్టం చేశారు. పర్యవేక్షణ బాధ్యతలను సెక్యూరిటీ సర్వీస్‌కు అప్పగించారు. క్రిమియా వంతెన కోసం భద్రతా చర్యలను పెంచే ఉత్తర్వుపై అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంతకం చేశారు. రష్యాతో క్రిమియాను కలిపే ఎనర్జీ బ్రిడ్జ్ అండ్ గ్యాస్ పైప్‌లైన్‌కు భద్రత కల్పించాలని ఆదేశించారు.

## రాజగోపాల్ రెడ్డి ధనబలానికి, మునుగోడు ప్రజా బలానికి మధ్యనే పోటీ : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 10:: బీజేపీ అభ్యర్థి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డిపై టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ నిప్పులు చెరిగారు. మునుగోడు ఉప ఎన్నిక.. అక్రమ కాంట్రాక్టులతో రాజగోపాల్ రెడ్డి సంపాదించిన ధన బలానికి, స్థానిక ప్రజా బలానికి మధ్య జరుగుతున్న పోటీ అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంట్రాక్టుల కోసమే మునుగోడు నియోజకవర్గాన్ని రాజగోపాల్ రెడ్డి పూర్తిగా నిర్లక్ష్యం చేశారని నిప్పులు చెరిగారు. రాజగోపాల్ రెడ్డి ఒక అట్టర్ ఫ్లాప్ ఎమ్మెల్యే అని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మరోసారి హామీలు, ప్రలోభాలతో ప్రజలను మోసం చేసేందుకు రాజగోపాల్ రెడ్డి సిద్ధమయ్యాడని మండిపడ్డారు. బీజేపీకి, రాజగోపాల్ రెడ్డికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు మునుగోడు ఓటర్లు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. కేవలం రాజగోపాల్ రెడ్డి కాంట్రాక్టుల కోసం వచ్చిన ఎన్నిక ఇది అని తెలిపారు. కేవలం ఒక వ్యక్తి ధన దాహం వలన వచ్చిన ఎన్నిక అని, ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకుపోవాలని టీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

**ఫక్తు రాజకీయ వ్యాపారి రాజగోపాల్ రెడ్డి..**

ఈ నాలుగు సంవత్సరాల కాలంలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న మునుగోడు నియోజకవర్గాన్ని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్న కేటీఆర్, ఆయన ఒక అట్టర్ ఫ్లాఫ్ ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని, ప్రజల కష్ట సుఖాలను ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం తన కాంట్రాక్టుల గురించి మాత్రమే ఆలోచించే ఫక్తు రాజకీయ వ్యాపారి రాజగోపాల్ రెడ్డి అని కేటీఆర్ విమర్శించారు. నియోజకవర్గ సమస్యలను వదిలేసి అసెంబ్లీలో కాంట్రాక్టర్ల బిల్లుల కోసం మాట్లాడిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. వేల కోట్ల రూపాయల కాంట్రాక్టు కోసమే రాజగోపాల్ రెడ్డి బీజేపీలో చేరారని కేటీఆర్ విమర్శించారు.

**కమిషన్ పైసలతో బైక్‌లు, కార్లు పంపిణీ..**

రాజగోపాల్ రెడ్డి ధన దాహంతోనే ఈ ఉప ఎన్నిక మునుగోడు ప్రజల మీద బలవంతంగా రుద్దబడిందన్నారు. కేవలం ఎన్నికల్లో గెలవడం కోసం అనేక హామీలు ఇచ్చి వాటిలో ఏ ఒక్కదాన్ని నెరవేర్చకుండా చేతులెత్తేసిన రాజగోపాల్ రెడ్డి, ఈ ఉప ఎన్నిక సందర్భంగా మరోసారి ప్రజలను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. బీజేపీ ఇచ్చిన వేల కోట్ల రూపాయల కాంట్రాక్టు కమిషన్ పైసలతో బైకులు, కార్లతో పాటు ఇతర విలువైన వస్తువులను ఓటర్లకు రాజగోపాల్ రెడ్డి పంచుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఇంకో సంవత్సరం పాటు పదవీ కాలం ఉన్నా, ఉప ఎన్నిక స్వార్థ ప్రయోజనాల కోసం ఎన్నిక తెచ్చారని, అయితే చైతన్యవంతులైన మునుగోడు ఓటర్లు బీజేపీకి, రాజగోపాల్ రెడ్డికి ఈ ఉప ఎన్నికలో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్ చెప్పారు. ఒకవైపు బీజేపీ రాజగోపాల్ రెడ్డి కాంట్రాక్టు వ్యవహారాన్ని, ఆయన విఫలమైన విధానాన్ని ప్రజలకు వివరిస్తూనే టీఆర్ఎస్ పార్టీ గత ఎనిమిది సంవత్సరాలు రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి చేసిన కార్యక్రమాలను వివరించాలని ఈ సందర్భంగా కేటీఆర్ పార్టీ శ్రేణులకు సూచించారు.

# శ్రీ ములాయం సింగ్ యాదవ్ కన్నుమూత పట్ల శ్రద్ధాంజలి ఘటించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 10:: సుదీర్ఘ అనుభవం కలిగినటువంటి రాజకీయ నేత శ్రీ ములాయం సింగ్ యాదవ్ కన్నుమూత పట్ల ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సంతాపాన్ని వ్యక్తం చేశారు. శ్రీ యాదవ్ అమిత శ్రద్ధ తో ప్రజల కు సేవ చేశారని, అంతేకాకుండా లోక్ నాయక్ జేపీ గారు మరియు డాక్టర్ లోహియా ల ఆదర్శాల కు లోకప్రియత్వాన్ని సంపాదించిపెట్టడం కోసం తన జీవితాన్ని సమర్పణం చేసివేశారని ప్రధాన మంత్రి అన్నారు.

శ్రీ యాదవ్ రక్షణ మంత్రి గా ఉన్న కాలం లో భారతదేశాన్ని మరింత బలమైందిగా తీర్చిదిద్దే దిశ లో కార్యాల ను చేశారని శ్రీ నరేంద్ర మోదీ స్మరించుకొన్నారు. శ్రీ యాదవ్ తో ప్రధాన మంత్రి తనకు ఉండినటువంటి సన్నిహిత సంబంధాలను గురించి జ్ఞప్తి కి తెచ్చుకొంటూ తాను ఆయన యొక్క అభిప్రాయాల ను వినడం కోసం ఎల్లవేళ ల ఉత్సుకత తో ఉండేవాడి ని అని పేర్కొన్నారు. తమ ఉభయుల భేటీల ను గురించిన కొన్ని ఛాయాచిత్రాల ను కూడా ప్రధాన మంత్రి శేర్ చేశారు. శ్రీ యాదవ్ కన్నుమూత పట్ల ప్రధాన మంత్రి తీవ్ర దు:ఖాన్ని వ్యక్తం చేశారు.

"శ్రీ ములాయం సింహ్ యాదవ్ గారు ఒక అసాధారణమైన వ్యక్తిత్వం కలిగినటువంటి వారు. ఆయన ను నమ్రత మరియు క్షేత్రం తో పాశం కలిగిన నేత గా సర్వత్ర ప్రశంసించడం జరిగింది.

ప్రజల సమస్యల పట్ల ఆయన సూక్ష్మగ్రాహ్యత తో ఉండే వారు. ప్రజల కు అమిత శ్రద్ధ తో సేవల ను అందించడంతో పాటు గా లోక్ నాయక్ జేపీ గారు మరియు డాక్టర్ లోహియా ల యొక్క ఆదర్శాల కు లోక ప్రియత్వం లభించే దిశ లో తన జీవితాన్ని అంకితం చేశారు.

ములాయం సింహ్ యాదవ్ గారు ఉత్తర్ ప్రదేశ్ లో మరియు జాతీయ రాజకీయాల లో తనదైన ముద్ర ను వేశారు. అత్యవసర స్థితి అమలైన కాలం లో ప్రజాస్వామ్యం పక్షాన ఒక కీలకమైన జవాన్ గా ఆయన నిలచారు. రక్షణ శాఖ మంత్రి గా ఆయన ఒక బలమైన భారతదేశం కోసం పాటుపడ్డారు. పార్లమెంటు కు సంబంధించి ఆయన కార్యప్రణాళిక వ్యావహారికం గా ఉండింది. మరి దేశ ప్రజల హితాన్ని పెంపొందింపచేయడానికి కూడాను ఆయన ప్రాధాన్యాన్ని ఇచ్చే వారు.

వేము మా మా రాష్ట్రాల కు ముఖ్యమంత్రులు గా సేవల ను అందించిన కాలాల్లో ములాయం సింహ్ యాదవ్ గారి తో అనేక సార్లు నేను భేటీ అయ్యి మాట్లాడాను. మా మధ్య సన్నిహిత సంబంధం ఉంటూ వచ్చింది. మరి నేను ఎల్లప్పుడూ ఆయన అభిప్రాయాల ను వినడం కోసం ఉత్సుకత తో ఉండే వాడి ని. ఆయన మరణం నన్ను బాధపెడుతున్నది. ఆయన కుటుంబాని కి మరియు లక్షల సంఖ్య లో ఉన్న ఆయన యొక్క మద్దతుదారుల కు నేను నా సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాను. ఓం శాంతి." అని పేర్కొన్నారు.

**చరిత్రలో నేటినిజం**



భారతదేశమున నం ఆ్రోదయ
నారాణిజి జయ ప్రకాశ నారాయణుడే
సారథియై నడిపించుచు
వీరభటులనుగానెనుప్రజ 'లవో'యనిబలికెన్

(అక్టోబర్ 11 జయప్రకాశ నారాయణ జయంతి...)

-రాధశ్రీ

సెల్:9494481210



## గొప్ప నేతను దేశం కోల్పోయింది : మంత్రి సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 10:: సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, యూపీ మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌కు మూడుసార్లు ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా పనిచేసిన ములాయం సింగ్ తన జీవితాంతం నిరుపేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసమే పని చేశారన్నారు.

చివరి క్షణం వరకు ప్రజా క్షేత్రంలో ఉండి సేవ చేసి దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజల అభిమానాన్ని పొందరన్నారు. ములాయం సింగ్ కుమారుడు అఖిలేష్ యాదవ్‌తో పాటు వారి కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. స్వర్గీయ ఇంద్రన్నతో ములాయం సింగ్‌కు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసుకున్నారు. ఆ ఫోటోను మంత్రి షేర్ చేసుకున్నారు.

## తెలంగాణకు మరో 700 కోట్ల భారీ పెట్టుబడి.. హైదరాబాద్‌లో జంతువుల వ్యాక్సిన్ తయారీ కేంద్రం

హైదరాబాద్, అక్టోబర్ 10::మరో భారీ పెట్టుబడికి హైదరాబాద్ జీనోమ్ వ్యాలీ వేదికైంది. 700 కోట్ల రూపాయాలతో జంతు వ్యాక్సిన్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటుచేస్తున్నట్టు ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ లిమిటెడ్ (ఎఐఎల్) ప్రకటించింది. పశువులకు వచ్చే ఫుట్ అండ్ మౌత్ డిసీజ్‌తో పాటు ఇతర పశు వ్యాధులకు సంబంధించిన టీకాలను ఈ కేంద్రంలో ఉత్పత్తి చేయనున్నారు. కొత్తగా ఏర్పాటు చేయబోయే ఈ కేంద్రంతో 750 మందికి ఉపాధి దొరుకుతుంది. జాతీయ డెయిరీ డెవలప్మెంట్ బోంఅనుబంధ సంస్థ అయిన ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ లిమిటెడ్ ప్రపంచంలోని అతిపెద్ద ఈఓఆ వ్యాక్సిన్ తయారీదారులలో ఒకటి. దీంతోపాటు భారత ప్రభుత్వ నేషనల్ యానిమల్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్ కి ఈఓఆ వ్యాక్సిన్ను అందించే ప్రముఖ సరఫరాదారు.

ఫుట్ అండ్ మౌత్ డిసీజ్ వ్యాక్సిన్ , ఇతర జంతు వ్యాక్సిన్ల తయారీ కోసం వెటర్నరీ వ్యాక్సిన్ ఫెసిలిటీ ఏర్పాటుకు జీనోమ్ వ్యాలీలో ఎఐఎల్ పెట్టుబడి పెడుతోంది. అత్యాధునిక సౌకర్యాలతో బయో సేఫ్టీ లెవల్ 3 ప్రమాణాలతో ఈ కేంద్రాన్ని ఏర్పాటుచేస్తోంది. గచ్చిబౌలిలో ప్రస్తుతం ఉన్న తయారీ కేంద్రం సంవత్సరానికి 300 మిలియన్ డోస్ల సామర్థ్యాన్ని కలిగి ఉంది. కొత్తగా ఏర్పాటుచేయబోతున్న ఈ వ్యాక్సిన్ తయారీ కేంద్రంతో ఇప్పటికే సంస్థకు ఉన్న సామర్థ్యానికి అదనంగా సంవత్సరానికి 300 మిలియన్ డోసుల వ్యాక్సిన్ ఉత్పత్తి అవుతుంది.

ఎఐఎల్,ఓఆ, డాక్టర్ కె.ఆనంద్ కుమార్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు ముకుల్ గౌర్, ఔఔ భార్గవ్‌లతో పాటు సంస్థ కు చెందిన ఇతర అధికారులు ఇవాళ మంత్రి కేటీఆర్ తో సమావేశమయ్యారు. తమ సంస్థ విస్తరణ ప్రణాళికలను వివరించారు. హైదరాబాద్లో ఎఐఎల్ ఏర్పాటుచేయబోతున్న మూడవ టీకా తయారీ కేంద్రం వ్యాక్సిన్ ఉత్పత్తిలో భారతదేశ స్వయం సమృద్ధికి నిదర్శనం అని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఐ. ఆనంద్ కుమార్ చెప్పారు. తమ వ్యాక్సిన్ తో పశువులకు వచ్చే తీవ్రమైన వ్యాధులు తగ్గడంతో పాటు రైతులకు, దేశానికి వేల కోట్ల రూపాయలను ఆదా అవుతాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ సంస్థ జీనోమ్ వ్యాలీలో మరో వ్యాక్సిన్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు సంతోషంగా ఉందని మంత్రి కేటీఆర్ చెప్పారు. ఈ కొత్త టీకా ఉత్పత్తి కేంద్రంతో ప్రపంచ వ్యాక్సిన్ రాజధాని గా లైఫ్ సైన్సెస్ రంగంలో హైదరాబాద్ జోరు కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమలు ఒ వాణిజ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ , తెలంగాణ ప్రభుత్వ డైరెక్టర్ (ఫార్మా ఒ లైఫ్ సైన్సెస్) శక్తి ఎం నాగప్పన్ కూడా పాల్గొన్నారు.

ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ లిమిటెడ్ గురించి

ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ లిమిటెడ్ ప్రధాన కార్యాలయం హైదరాబాద్లో ఉంది. ఇది ఒక ఆరోగ్య రంగానికి చెందిన సంస్థ. ఆసియాలోని వ్యాక్సిన్ ఉత్పత్తి సంస్థల్లో ఒకటి. 1982లో నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డ్ (ఔఆఆః)చే స్థాపించబడింది. ఈ సంస్థ ఉత్పత్తులు 50 దేశాలకు ఎగుమతి అవుతాయి. కంపెనీకి సంబంధించిన మరిన్ని వివరాలను www.indimmune. comలో చూడవచ్చు.

# భారత వైమానిక దళంలో వెపన్ సిస్టమ్స్ శాఖ ఏర్పాటుకు ఆమోదం తెలిపిన ప్రభుత్వం

న్యూఢిల్లీ, అక్టోబర్ 10:: భారత వైమానిక దళం (ఐఎఎఫ్)లో వెపన్స్ సిస్టం (డబ్ల్యుఎస్ –ఆయుధ వ్యవస్థలు) విభాగం పేరిట ఒక కొత్త విభాగాన్ని సృష్టించే ఒక చారిత్రాత్మక నిర్ణయానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అన్ని ఉపరితల– ఆధారిత, ప్రత్యేక వాయుమార్గ ఆయుధ వ్యవస్థల నిర్వహణ వ్యవహారానికి కట్టుబడి ఉండే ఒక సంస్థ కింద అన్ని ఆయుధ విభాగ ఆపరేటర్లను ఏకీకరణ చేసేందుకు డబ్ల్యుఎస్ విభాగ సృష్టి దోహదం చేస్తుంది.

ఉపరితలం నుంచి ఉపరితల క్షిపణులు, ఉపరితలం నుంచి వాయు క్షిపణులు, దూరం నుంచి పైలెట్ (నడిపే) విమానం, ద్వి/ బహుళ సిబ్బంది కలిగిన విమానం ఆయుధ వ్యవస్థ ఆపరేటర్లు వంటి నాలుగు ప్రత్యేక శాఖలకు చెందిన ఆపరేటర్లు శాఖ కిందకు వస్తారు. భారత వైమానిక దళ యుద్ధ పోరాట సామర్థ్యాన్ని పెంచడంలో అత్యున్నత స్థాయిలో ఈ శాఖ దోహదం చేయనున్నది.

# రాహుల్ పాదయాత్రలో జాగింగ్.. పరుగులుతీస్తున్న కాంగ్రెస్ క్యాడర్?!



న్యూఢిల్లీ, అక్టోబర్ 10:: తమిళనాడులో నెల రోజుల క్రితం ప్రారంభమైన “భారత్ జోడో” యాత్ర ప్రస్తుతం బీజేపీ పాలిత కర్నాటకలోని చిత్రదుర్గ మీదుగా సాగుతోంది. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ పాదయాత్రలో ఇవ్వాల (సోమవారం) కర్నాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డీకే శివకుమార్ పాల్గొన్నారు.

శివకుమార్ చేతిలో త్రివర్ణ పతాకంతో రాహుల్? గాంధీ పక్కన జాగింగ్ చేస్తున్నట్లుగా పరుగెడుతున్న వీడియో ఒకటి ఇప్పుడు వైరల్?గా మారింది.? దీన్ని డీకే తన? ట్విట్టర్?లో షేర్?? చేశారు. “కొన్నిరోజులు మీరు నడుస్తారు.. ఇంకొన్నిరోజులు మీరు పరుగెత్తుతారు! కలల వెంటపడటానికి మీరు ఈ రెండింటినీ చేయవలసి ఉంటుంది” అని డీకే శివకుమార్ తన ట్వీట్‌లో రాశారు. ఇక.. మాండ్యా పాదయాత్రలో అనేక సరికొత్త దృశ్యాలు కనిపించాయి. రాహుల్ గాంధీ తన తల్లి షూలేస్‌లు కట్టి, సోనియా గాంధీని పాదయాత్రలో చేర్చుకోవడం కూడా వాటిలో ఒకటిగా చెప్పుకోవచ్చు.

# ప్రయాణికులకు ఇండియన్ రైల్వే షాక్.. నేడు 115 ట్రైన్స్ రద్దు

న్యూఢిల్లీ, అక్టోబర్ 10:: భారతీయ రైల్వే (ఎనిటతిజీని ఖీజీతిశ్రీలిజీఎబ) దేశవ్యాప్తంగా భారీసంఖ్యలో రైళ్లను రద్దుచేసింది. మెయింటెనెన్స్, మౌలికవసతుల పనులను సాకుగా చూపుతూ మొత్తం 163 రైళ్లను క్యాన్సల్ చేసింది. ఇందులో 115 రైళ్లను పూర్తిగా రద్దుచేస్తున్నామని, మరో 48 సర్వీసులను పాక్షికంగా రద్దు చేస్తున్నామని ప్రకటించింది. ఇది సోమవారం (అక్టోబర్ 10) ఒక్కరోజు మాత్రమేనని, తదుపరి సమాచారం అందిస్తామని అధికారులు వెల్లడించారు. ఈ రైళ్లకు సంబంధించి ముందుగానే బుక్‌చేసుకున్న టికెట్లను రద్దుచేస్తున్నామని ఐఆర్‌సీటీసీ (ఎఖీఅుఌ) తెలిపింది. కౌంటర్లలో టికెట్లు కొనుగోలుచేసినవారు అధికారులను సంప్రదించాలని సూచించింది.

మరోవైపు ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని దక్షిణ మధ్య రైల్వే పలు ప్రత్యేక రైళ్లను నడుపనున్నది. ఇందులో పలు సింగిల్ వే రైళ్లు కూడా ఉన్నాయి. సికింద్రాబాద్–యశ్వంపూర్ (07151) రైలు సోమవారం రాత్రి 8 గంటలకు సికింద్రాబాద్ స్టేషన్ నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10.30 గంటలకు గమ్య స్థానానికి చేరుకోనున్నది. యశ్వంత్‌పూర్–సికింద్రాబాద్ (07152) రైలు మంగళవారం సాయంత్రం 5గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7.30 గంటలకు గమ్యస్థానానికి చేరుతుంది. రెండు రైళ్లు కాచిగూడ, ఉమ్దానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తిరోడ్, గద్వాల, కర్నూల్ సిటీ, డోన్, అనంతపూర్, ధర్మవరం, హిందూపూర్, యెహలంక స్టేషన్లలో ఆగుతాయని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది.

అలాగే సోమవారం పూర్ణా–తిరుపతి మధ్య సింగిల్ వే స్పెషల్ ట్రైన్ (07633)ను నడుపనున్నట్లు చెప్పింది. రైలు రాత్రి 11.30 గంటలకు బయలుదేరి మరుసటి రోజు రాత్రి 10.10 గంటలకు గమ్యస్థానానికి చేరనున్నది. అలాగే ఈ నెల 12న నర్సాపూర్–తిరుపతి, విజయవాడ–ధర్మవరం మధ్య సింగిల్ వే స్పెషల్ ట్రైన్స్‌ను నడుపనున్నట్లు పేర్కొంది. నర్సాపూర్–తిరుపతి (07130) రాత్రి 8.50 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 06.45 గంటలకు గమ్యస్థానానికి చేరుకుంటుందని, విజయవాడ–ధర్మవరం (07131) రాత్రి 11.30 గంటలకు బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 2 గంటలకు గమ్యస్థానానికి చేరుకుంటుందని అధికారులు వెల్లడించారు.

# దేశ జనాభాలో సగం మందికి పెండ్లి కాలే.. వారిలో పురుషులే అధికం

హైదరాబాద్, అక్టోబర్ 10:: దేశ జనాభాలో సగం మందికిపైగా.. అంటే సుమారు 67 కోట్ల మందికి పెండ్లి కాలేదట. ఇందులో చిన్న పిల్లలు మొదలు అన్ని రకాల వయసుల వారున్నారు. వివాహం అయినవారిలో పురుషులతో పోల్చితే మహిళలే ఎక్కువగా ఉన్నారట. దేశవ్యాప్తంగా సుమారు 4 కోట్ల మంది వివిధ కారణాల వల్ల ఒంటరి జీవితం గడుపుతున్నారట. ఇటీవల విడుదలైన ‘శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ గణాంకాల నివేదిక ? 2020’లో ఇలాంటి పలు ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి.

## నివేదికలోని కీలక అంశాలు

దేశ జనాభాలో 51.6 శాతం (67 కోట్లు) మందికి పెండ్లి కాలేదు. అవివాహితుల జాబితాలో పురుషులే అధికంగా ఉన్నారు. పురుషుల్లో 56.7 శాతం మందికి, మహిళల్లో 46.2 శాతం మందికి ఇంకా పెండ్లి కాలేదు.

బ్రహ్మచారుల జనాభా అత్యధికంగా బీహార్‌లో (59.3 శాతం) ఉండగా, తెలంగాణలో 47.4 శాతం ఉన్నరు.

దేశ జనాభాలో 45.2 శాతం మందికి వివాహం అయినట్టు నివేదిక వెల్లడించింది. పెండ్లయినవారిలో మహిళలే ఎక్కువగా ఉన్నారు.

పురుషుల్లో 41.8 శాతం మందికి పెండ్లికాగా.. మహిళల్లో 48.8 శాతం మంది వివాహం చేసుకున్నారు.

తెలంగాణ జనాభాలో వివాహితులు 48.6 శాతం మంది ఉన్నారు. వివాహితుల జాబితాలో ఏపీ 52.4 శాతంతో టాప్‌లో నిలిచింది.

భర్త/భార్య మరణించడం, విడాకులు తీసుకోవడం, గొడవల కారణంగా వేర్వేరుగా ఉండటం వంటి కారణాలతో ఒంటరి జీవితం గడుపుతున్నవారు దేశ జనాభాలో సుమారు 3.2 % (4 కోట్లు) మంది ఉన్నారు.

మహిళల జనాభాలో 5 శాతం మంది ఒంటరిగా ఉంటుండగా, పురుషుల్లో 1.4 శాతం మంది ఒంటరి జీవులుగా ఉన్నారని నివేదిక వెల్లడించింది.

ఒంటరిజీవుల్లో తమిళనాడు టాప్‌లో నిలిచింది. ఆ రాష్ట్ర జనాభాలో సుమారు 5.2 శాతం మంది ఒంటరి జీవితం గడుపుతున్నట్టు నివేదిక వెల్లడించింది. అక్కడ పురుషులు 1.2 శాతం ఉండగా, మహిళలు ఏకంగా 8.8 శాతం మంది ఒంటరిగా ఉంటున్నారు.

# 70వ ఎన్ ఇ సి ప్లీనరీ సమావేశంలో ప్రసంగించిన ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, అక్టోబర్ 10:: గువాహటిలో జరిగిన ఈశాన్య ప్రాంత మండలి (ఎన్.ఇ.సి) 70వ ప్లీనరీ సమావేశంలో ఈశాన్య ప్రాంత అభివృద్ధి, పర్యాటకం, సాంస్కృతిక శాఖల కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ప్రసంగించారు.

ఎనిమిది ఈశాన్య రాష్ట్రాలు, కేంద్ర మంత్రిత్వ శాఖలకు చెందిన సీనియర్ అధికారులను ఉద్దేశించి శ్రీ కిషన్ రెడ్డిప్రసంగిస్తూ, ఈ ప్రాంతం పెరుగుదల, అభివృద్ధికి కీలకమైన అనేక అంశాలను గురించి వివరించారు.

ఈశాన్య ప్రాంతం లో శాంతి, సుస్థిరత కోసం , అనుసంధానాన్ని పెంపొందించ డానికి భారత ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తోందని, వవ దిశగాగణనీయమైన పురోగతిని కూడా సాధించిందని ఆయన అన్నారు. ఈశాన్య ప్రాంత అభివృద్ధి లేకుండా భారతదేశం అభివృద్ధి చెందలేదనేది గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రగాఢ నమ్మకమని ఆయన అన్నారు

ఎన్ ఈఆర్ తన ‘అమృత్ సమయ్’లో ప్రవేశించిందని, దీనిని మనం పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని, ఎదుగుదలకు, అభివృద్ధికి సంబంధించిన అన్ని అవకాశాలను మేల్కొల్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంపూర్ణ సమన్వయంతో మాత్రమే ఎన్ ఈఆర్ ను భారతదేశ వృద్ధి చోదక శక్తిగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని చేరుకోగలమని మంత్రి అధికారులకు వివరించారు.

కేంద్రం, రాష్ట్రాలు, ప్రైవేటు రంగాలు, భాగస్వాములు అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని, ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీని మరింత పెంపొందించడంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

ఎన్.ఇ.ఆర్. రాష్ట్రాల కు 10% జిబిఎస్ ను సంపూర్ణంగా, లక్ష్యంగా వినియోగించుకోవడం శరవేగంగా అభివృద్ధి చెందడానికి కీలకమని ఆయన అన్నారు. 10 శాతం జీబీఎస్ వినియోగాన్ని క్రమం తప్పకుండా విశ్లేషించాల్సిన అవసరం ఉందని, తదనుగుణంగా విధానాలను పునఃసమీక్షించాలని, డేటా అడ్డంకులను అధిగమించడం, కేంద్ర మంత్రిత్వ శాఖలతో సమన్వయం చేసుకోవాలని ఆయన అన్నారు. విధానాలను సవరించడం, మార్గదర్శకాలు మొదలైన వాటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా చూడటం కోసం తమ సిఫారసులను అందించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వ అధికారులందరినీ కోరారు.

ఇటీవల ఏర్పాటు చేసిన అగ్రి టాస్క్ ఫోర్స్ త్వరలో తన తుది నివేదికను విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తి స్థాయిలో వినియోగాన్ని కొనసాగించడానికి టాస్క్ ఫోర్స్ సిఫార్సులను సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన అన్నారు.”బలాలు , బలహీనతల విశ్లేషణ” నిర్వహించాల్సిన అవసరం ఉందని “కీలక రంగాలలో అంతరాల ను గుర్తించాల్సిన అవసరం ఉందని” మంత్రి సూచించారు. ఇది మరింత లక్ష్యిత అభివృద్ధి కార్యక్రమాలకు సహాయపడుతుంది.

ప్రాజెక్టు అంశాల ఎంపికలోఎన్ ఇ ఆర్ జిల్లాల వారీ ఎస్ డి జి ఇండెక్స్, ఆకాంక్షాత్మక జిల్లాలు, గ్రామీణ ఆవాసాలు, ప్రాంతాలకు అనుసంధానం

పేదరిక సూచీ ల స్థాయిని పరిగణనలోకి తీసుకోవాలని ఆయన అన్నారు. మంచి టెండరింగ్ నిబంధనలు , బలమైన పర్యవేక్షణను నిర్ధారించాలని ఆయన అధికారులను కోరారు.

ఈ ప్రాంతం పర్యాటక సామర్థ్యం గురించి ప్రస్తావిస్తూ, ఈ ప్రాంతం సంపూర్ణ సామర్థ్యం సాకారం కావడం కోసం డిఒఎన్ఇఆర్ మంత్రిత్వ శాఖ ఒక టూరిజం టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేస్తోందని మంత్రి తెలిపారు. పర్యాటక, మౌలికసదుపాయాలను అభివృద్ధి చేయడం, నైపుణ్యం, సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం ఈ ప్రాంతంలోపర్యాటక రంగాన్ని అభివృద్ధిచేయడానికి ముఖ్యమైన ప్రాధాన్యత లని ఆయన పేర్కొన్నా రు.

ఎన్.ఇ.ఆర్ లో యువత కు ఉపాధిని సృష్టించడానికి భద్రతా సేవల పరిశ్రమ అందించే సామర్థ్యాన్ని కూడా మనం అన్వేషించాలని ఆయన నొక్కిచెప్పారు.

ప్రైవేట్ పెట్టుబడుల అవసరాన్ని మంత్రి మరింత నొక్కిచెప్పారు. ఎన్ ఇ ఆర్ లో పెట్టుబడుల అనుకూల వాతావరణాన్ని అభివృద్ధి చేయడానికి కేంద్ర , రాష్ట్రప్రభుత్వాలు సంయుక్తంగా పనిచేయాల్సిన అవసరం ఉందనిఆయన అన్నారు. కొన్ని అగ్ర ప్రాధాన్య/లక్ష్య రంగాలను గుర్తించి, ఈ ప్రాంతంలో పెట్టుబడుల సామర్థ్యాన్ని పెంచి, ఆ రంగాలలో అడ్డంకులను అధిగమించడానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

ఎన్ ఇ ఆర్ కోసం త్వరలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ నిర్వహించాలని, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు స్నేహపూర్వక పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టడం ప్రారంభించాలని మంత్రి అన్నారు.

పెట్టుబడిదారుల అవసరాలకు అనుగుణంగా విధానాలను మార్చడం, ల్యాండ్ బ్యాంకులను డిజిటలైజ్ చేయడం, ప్లాట్ స్థాయి సమాచారం కలిగి ఉండటం, ప్రక్రియలను సరళీకృతం చేయడం, సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థను అందించడం, తక్షణం పెట్టుబడి పెట్టగల ప్రాజెక్టుల జాబితాను అభివృద్ధి చేయడం, ప్రతి రాష్ట్రంలో పెట్టుబడిదారుల ఫెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం, అప్రోచ్ రోడ్లు, పవర్ కనెక్టివిటీ, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వడంపై పెట్టుబడి పెట్టడం వంటి వివిధ చర్యలను చేపట్టాలని ఆయన సూచించారు. రాబోయే నెలల్లో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు నిర్వహణ కోసం ఒక కార్యాచరణ ప్రణాళిక ను రూపొందించడానికి తాను పేర్కొన్న కార్యక్రమాలపై పనిచేయాలని సీనియర్ అధికారులకు శ్రీ కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించండి : ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి



తిరుమల, అక్టోబర్ 10:వైఎస్ఆర్సీపీ పార్టీకి నిరంతరం శ్వాసగా భావించి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తున్న పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ సమిష్టిగా కలిసి పట్ట భద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ఒక యజ్ఞం లాగా నమోదు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే భూమన్ కరుణాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం డీబీఆర్ కళ్యాణ మండపం నందు వైకాపా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యామ్ ప్రసాద్ రెడ్డి పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. 36 నియోజకవర్గాలలో జరగనున్న ఎన్నికల్లో అత్యధికంగా పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని అత్యధికంగా చేర్పించి తిరుపతి నియోజకవర్గం శ్యాం ప్రసాద్ రెడ్డికి అత్యధిక మెజార్టీ వచ్చేలా ప్రతి ఒక్కరు ఒక సైనికులాగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అక్టోబర్ రెండో తేదీ నుంచి నవంబర్ 7వ తేదీ వరకు ఈ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా కమ్యూనిస్టులే పట్ట భద్రులకు సంబంధించి ఎమ్మెల్సీగా ఎన్నికవ్వడం జరుగుతున్నదన్నారు.

ఎన్నికలు మార్చిలో జరగనున్నాయని తెలియజేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకుంటే పార్టీకి తిరుగు లేదని పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాలో పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన వ్యక్తి ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాంప్రసాద్ అని గుర్తు చేశారు. అలాగే అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన వికేంద్రీకరణ తీసుకురావడం జరిగిందని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. 36 నియోజకవర్గ పరిధిలో పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియమించడం జరిగిందని, నీ బిడ్డగా ఆశీర్వదించండి అని అభ్యర్థించారు. అక్టోబర్ రెండో తేదీ నుంచి నవంబర్ 7వ తేదీ వరకు పట్టభద్రుల ఓట్లు నమోదు కార్యక్రమం జరుగుతున్నదని ప్రతి ఒక్కరూ ఫామ్18 ద్వారా పూర్తి చేసి డిగ్రీ పూర్తయిన వారి ద్వారా ఓటర్లు నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. దరఖాస్తులు ఆధార్ నెంబరు. ఓటు ఐడి నెంబర్ తో పాటు గెజిటెడ్ ఆఫీసర్ సంతకం తప్పనిసరి అని గుర్తు చేశారు.. ఈ కార్యక్రమంలో నగర డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ భూమన్ అభినయ రెడ్డి,టౌన్ బ్యాంక్ చైర్మన్ కేతం. జయచంద్ర రెడ్డి, మాజీ చైర్మన్ తొండము నాటి వెంకటేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, శేఖర్ రెడ్డి, నరసింహ, పార్టీ నగర అధ్యక్షులు పాలగిరి ప్రతాప్ రెడ్డి, దొడ్డ రెడ్డి మురళి రెడ్డి పాల్గొన్నారు.

# కారెక్కిన కార్పొరేటర్- మంత్రి కేటీఆర్ సమక్షంలో చేరిక



వరంగల్,అక్టోబర్ 10:గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ కు చెందిన కార్పొరేటర్ మామిళ్ల రాజు కారెక్కారు. సోమవారం ప్రగతి భవన్ లో తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కె.టి.రామారావు, రాష్ట్ర ఎక్సైజ్ స్పోర్ట్స్ శాఖ మంత్రి శ్రీనివాస గౌడ్ ల సమక్షంలో, ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ల ఆధ్వర్యంలో తెరాస తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి కేటీఆర్ గులాబీ కండువా కప్పి కార్పొరేటర్ ను తెరాస పార్టీలోకి ఆహ్వానించారు. కార్పొరేటర్ తో పాటు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు అనుచరులు సుమారు మూడు వందల ప్రగతి భవన్ కు చేరుకొని గులాబీ కండువా కప్పుకున్నారు. డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజు మాట్లాడుతూ.. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే సహకారంతో డివిజన్ ను అభివృద్ధి చేసుకోవాలనే ఉద్దేశంతోనే తెరాస పార్టీలో చేరిక కావడం జరిగిందని గ్రేటర్ లోనే ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు. స్థానిక మాజీ కార్పొరేటర్, కూడా అడ్వైసరి మెంబర్ మాడిశెట్టి శివశం కర్, మాజీ కార్పొరేటర్లు వేల్పుల మో హన్ రావు, మాడిశెట్టి అరుణ తో పాటు అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులతో డివిజన్ అభి వృద్ధికి పాటు పడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కూడా అడ్వైసరి మెంబర్ మాడిశెట్టి శివ శంకర్, తెరాస డివిజన్ అధ్యక్షులు వెంకన్న, తెరాస నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైనిక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసిన బెలారస్, రష్యా

లండన్, అక్టోబర్ 10:ఉక్రెయిన్, రష్యా మధ్య మళ్లీ యుద్ధం భీకర స్థాయికి చేరింది. క్రిమియా బ్రిడ్జ్ పేల్చివేత నేపథ్యంలో ఇవాళ రష్యా తన మిస్సైళ్లతో ఉక్రెయిన్‌పై దాడికి దిగింది. ఈ సందర్భంగా మరోసారి సరిహద్దుల్లో ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది. ఈ నేపథ్యంలో బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో మాట్లాడుతూ.. పశ్చిమ సరిహద్దుల్లో టెన్షన్ వాతావరణం ఉన్న కారణంగా.. రష్యాతో కలిపి జాయింట్ మిలిటరీ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రెండు దేశాలు కలిపి ప్రాంతీయ సైనిక గ్రూపును ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. రెండు రోజుల క్రితమే దళాలను సరిహద్దుల్లోకి రప్పించడం ప్రారంభమైందన్నారు.

# ఈసీ తీరుపై ఉద్ధవ్ అసంతృప్తి.. ఢిల్లీ హైకోర్టులో సవాల్

న్యూఢిల్లీ, అక్టోబర్ 10:: ఎవరిది అసలైన శివసేన పార్టీ అనే విషయంలో మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరే, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే వర్గాల మధ్య వివాదం కొనసాగుతున్నది. అసలైన శివసేన మాదంటే, మాదేనంటూ రెండు వర్గాలు ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాయి. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం.. శివసేన పార్టీ పేరును, గుర్తును ఫ్రీజ్ చేసింది.అంధేరీ ఈస్ట్ ఉప ఎన్నికల్లో పోటీకి ఉద్ధవ్ థాకరే వర్గం, ఏక్‌నాథ్ షిండే వర్గం కొత్త పేర్లు, గుర్తులను ఎంచుకోవాలని ఆదేశించింది. ఈసీ ఆదేశం మేరకు రెండు వర్గాలు ఇప్పటికే కొత్త పేర్లు, గుర్తులకు సంబంధించిన ఆప్షన్‌లను ఈసీకి సమర్పించాయి. ఈ క్రమంలోనే శివసేన పార్టీ పేరును, గుర్తును ఈసీ ఫ్రీజ్ చేయడాన్ని సవాల్ చేస్తూ ఉద్ధవ్ థాకరే ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు.కాగా, అసలైన శివసేన తమదే అని నిరూపిస్తూ ఆగస్టు 8లోగా డాక్యుమెంటరీలు సమర్పించాలని గతంలోనే ఈసీ రెండు వర్గాలను ఆదేశించింది. అయితే థాకరే వర్గం అభ్యర్థనతో గడువును అక్టోబర్ 7 వరకు పొడిగించింది. అయితే, ఉప ఎన్నికల్లో పోటీ కోసం తమకు శివసేన విల్లు బాణం గుర్తు కేటాయించాలని షిండే వర్గం ఈసీని అభ్యర్థించింది.

# 15 నిమిషాల ప్రయాణానికి రూ.32 లక్షలు చార్జ్ చేసిన ఊబర్

న్యూఢిల్లీ, అక్టోబర్ 10:: ఓ వ్యక్తి ఇంటి నుంచి కేవలం పది కిలోమీటర్ల లోపు ఉన్న పబ్‌కు వెళ్లేందుకు క్యాబ్ బుక్ చేసుకున్నాడు. పబ్‌లో ఫ్రెండ్‌తో డ్రింక్ తీసుకుని మరుసటి రోజు ఉదయాన్నే లేచేసరికి తన మొబైల్‌కు వచ్చిన మెసేజ్ చూసి షాక్ తిన్నాడు. క్యాబ్ బిల్లును ఊబర్ ఏకంగా 39,317 డాలర్లు (రూ.32.4 లక్షలు)గా చూపడంతో దిగ్భ్రాంతికి గురయ్యాడు.

డ్రాప్ లొకేషన్‌కు కేవలం 15 నిమిషాల వ్యవధిలో చేరుకున్నా ఇంత బిల్లు ఎందుకు వచ్చిందనేది అతడికి అర్థం కాలేదు. ఊబర్ ఇచ్చిన షాక్ నుంచి తేరుకోలేని మాంచెస్టర్‌కు చెందిన 22 ఏండ్ల ఒలివర్ ఇలా ఎందుకు జరిగిందని కంపెనీ కస్టమర్ కేర్‌కు కాల్ చేశాడు.

సాంకేతిక సమస్యలతో డ్రాప్ లొకేషన్ అదే పేరుతో ఆస్ట్రేలియాలో ఉన్న మరో లొకేషన్ చూపించిందని దాంతోనే చిన్న రైడ్‌కే అంత బిల్లు వచ్చిందని వారు వివరణ ఇచ్చారు. ఇక ఒలివర్ ఖాతాలో అంతడబ్బు లేకపోవడంతో ఆ భారీ బిల్లు అతడి ఖాతా నుంచి డిడక్ట్ కాలేదు. డబ్బు డిడక్ట్ కాకుండా కేవలం మెసేజ్ రావడంతో బతికిపోయానని ఒలివర్ ఊపిరిపీల్చుకున్నాడు.

# ఉప ఎన్నిక బరి నుంచి తప్పుకుంటాం.. మంత్రి జగదీశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



నల్లగొండ, అక్టోబర్ 10:రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రధాని మోదీ, అమిత్ షా ఇచ్చిన రూ. 18 వేల కోట్ల కాంట్రాక్టులపై జగదీశ్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. మోదీ, అమిత్ షాలకు ఛాలెంజ్ చేస్తున్నాను. రాజగోపాల్ రెడ్డికి అప్పనంగా కట్టబెట్టిన రూ. 18 వేల కోట్లు మునుగోడు, నల్లగొండ నియోజకవర్గాల అభివృద్ధికి ఇవ్వండి.. ఉప ఎన్నికల బరి నుంచి తప్పుకుంటామని జగదీశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ప్రాధేయపడైనా ఒప్పిస్తామని చెప్పారు.

మునుగోడు నియోజకవర్గ పరిధిలోని కొరటికల్ గ్రామంలో నిర్వహించిన ఉప ఎన్నికల ప్రచారంలో మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాల కోసమే ఉప ఎన్నికలు సృష్టించారని ధ్వజమెత్తారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడానికే ఈ కుట్రలు, కుతంత్రాలు అని మండిపడ్డారు. సస్యశ్యామలం అవుతున్న తెలంగాణలో మంటలు సృష్టించేందుకు కుయుక్తులు పన్నుతున్నారని ధ్వజమెత్తారు. హిందూ మతం గురించి వేదాలు వల్లించే బీజేపీ ప్రభుత్వం.. యాదాద్రి పునర్ నిర్మాణానికి రూ. 100 కూడా చందా ఇవ్వలేదని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 1000 కోట్లతో యాదాద్రిని పునర్ నిర్మించారు. మోదీ, అమిత్ షాలు మాత్రం రాజగోపాల్ రెడ్డికి రూ. 18 వేల కోట్లు అప్పనంగా అప్పగించారని నిప్పులు చెరిగారు. హిందూ మతానికి అంబాసిడర్లు అంటూ ఇతర మతాల మీద విషం చిమ్మే బీజేపీ యాదాద్రి పునర్ నిర్మాణానికి నిధులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.

# సౌతాఫ్రికాలో ఘనంగా ఎమ్మెల్యే నోముల భగత్ జన్మదిన వేడుకలు



హైదరాబాద్, అక్టోబర్ 10:: నాగార్జున సాగర్ టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే నోముల భగత్ జన్మదిన వేడుకలను టీఆర్ఎస్ ఎన్నారై సౌతాఫ్రికా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యువ నాయకులు, ఉద్యమశీలి, ప్రజా నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి నోముల భగత్ సాగర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నారని ప్రశంసించారు. నాన్న నోముల నర్సింహయ్య ఆశయ సాధనకు అనుగుణంగా, శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని కొనియాడారు.

ఈ సందర్భంగా టీఆర్ఎస్ ఎన్నారై సౌతాఫ్రికా శాఖ అధ్యక్షులు గుర్రాల నాగరాజు మాట్లాడుతూ.. యువ నాయకుడు భగత్ సాగర్ ప్రజలకు దొరకడం చాలా అదృష్టంగా భావించాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో నియోజకర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నారని, ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందజేస్తున్నారని తెలిపారు.

టీఆర్ఎస్ ఎన్నారై సౌతాఫ్రికా మీడియా ఇంచార్జ్ కిరణ్ కుమార్ బెల్లి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో మెదసాని నరేందర్ రెడ్డి, హరీశ్ రంగా, శ్రీధర్ రెడ్డి, శివా రెడ్డి, రాంబాబు, నరేశ్, అరవింద్, శ్రీకాంత్, మురళీ తదితరులు పాల్గొని నోముల భగత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారు.. ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రశంసలు

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 10: యాదాద్రి ఆలయాన్ని పునర్ నిర్మించి సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచిపోయారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మునుగోడు ఉప ఎన్నిక ప్రచారానికి వెళ్తున్న క్రమంలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్ రావు దేవాలయ ప్రాంగణంలో కనిపించిన భక్తులతో కొద్దిసేపు మాట్లాడారు. వారి బాగోగులు తెలుసుకుంటూ ఎక్కడెక్కడ నుంచి వచ్చారంటూ వాకబు చేశారు. గుంటూరు నుంచి వచ్చిన ఓ కుటుంబాన్ని పక్కనే కూర్చోబెట్టుకొని కొద్దిసేపు వారితో సంభాషించారు. వారి వారి ప్రాంతాల ఊర్ల పేర్లను తెలుసుకున్న మంత్రి గుడి ఎలా ఉంది? గుడిలో దర్శనం బాగా జరిగిందా? ఎక్కడెక్కడ నుంచి వచ్చారు? దేవాలయం ఎలా ఉంది? దేవాలయంలోని కట్టడాల గురించి మీకేం అనిపిస్తుంది అంటూ భక్తులతో మాట్లాడారు.అనంతరం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మీడియాతో మాట్లాడుతూ, చరిత్రలో న భూతో న భవిష్యత్తు అన్న చందంగా సీఎం కేసీఆర్ యాదాద్రి దేవాలయాన్ని పునర్ నిర్మించారని చెప్పారు. దేవాలయం మొత్తం అత్యంత భక్తి ప్రపత్తులతో నిండి ఉందని, నిర్మాణ కౌశలం భక్తి పారవశ్యం పొంగి పొరలే విధంగా జరిగిందని మంత్రి చెప్పారు. కేసీఆర్ సీఎం అయ్యాక దేవాలయాలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. సీఎం కేసీఆర్ కుటుంబం బాగుండాలని, ఆయన తలపెట్టిన కార్యక్రమాలు అన్ని విజయవంతం కావాలని నరసింహ స్వామిని కోరుకున్నట్లు మంత్రి దయాకర్ రావు స్పష్టం చేశారు.

## ఈసీ తీరుపై ఉద్ధవ్ అసంతృప్తి.. ఢిల్లీ హైకోర్టులో సవాల్

న్యూఢిల్లీ, అక్టోబర్ 10:: ఎవరిది అసలైన శివసేన పార్టీ అనే విషయంలో మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరే, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే వర్గాల మధ్య వివాదం కొనసాగుతున్నది. అసలైన శివసేన మాదంటే, మాదేనంటూ రెండు వర్గాలు ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాయి. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం.. శివసేన పార్టీ పేరును, గుర్తును ఫ్రీజ్ చేసింది.

అంధేరీ ఈస్ట్ ఉప ఎన్నికల్లో పోటీకి ఉద్ధవ్ థాకరే వర్గం, ఏక్‌నాథ్ షిండే వర్గం కొత్త పేర్లు, గుర్తులను ఎంచుకోవాలని ఆదేశించింది. ఈసీ ఆదేశం మేరకు రెండు వర్గాలు ఇప్పటికే కొత్త పేర్లు, గుర్తులకు సంబంధించిన ఆప్షన్‌లను ఈసీకి సమర్పించాయి. ఈ క్రమంలోనే శివసేన పార్టీ పేరును, గుర్తును ఈసీ ఫ్రీజ్ చేయడాన్ని సవాల్ చేస్తూ ఉద్ధవ్ థాకరే ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు.

కాగా, అసలైన శివసేన తమదే అని నిరూపిస్తూ ఆగస్టు 8లోగా డాక్యుమెంటరీలు సమర్పించాలని గతంలోనే ఈసీ రెండు వర్గాలను ఆదేశించింది. అయితే థాకరే వర్గం అభ్యర్థనతో గడువును అక్టోబర్ 7 వరకు పొడిగించింది. అయితే, ఉప ఎన్నికల్లో పోటీ కోసం తమకు శివసేన విల్లు బాణం గుర్తు కేటాయించాలని షిండే వర్గం ఈసీని అభ్యర్థించింది.

దాంతో షిండే వర్గం అభ్యర్థనపై స్పందన తెలియజేయాలని ఎన్నికల సంఘం ఉద్ధవ్ థాకరే వర్గాన్ని కోరింది. ఈ క్రమంలో ఉద్ధవ్ వర్గం శనివారమే ఈసీకి తన స్పందన తెలియజేసింది. షిండే వర్గం డాక్యుమెంటేషన్ క్షుణ్ణంగా అర్థం చేసుకునేందుకు నాలుగు వారాల సమయం కావాలని కోరింది.

## గుజరాత్లోని మొఢేరాలో గల సూర్య దేవాలయాన్ని సందర్శించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 10:: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గుజరాత్ లోని మొఢేరా లో ఉన్న సూర్య దేవాలయాన్ని ఈ రోజు న సందర్శించారు. ప్రధాన మంత్రి ఆలయానికి చేరుకొన్న వేళ ఆయన ను సత్కరించడం జరిగింది. సూర్య దేవాలయం లో హెరిటేజ్ లైటింగు ను శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించారు. అది భారతదేశం లో అచ్చం గా సౌర శక్తి ద్వారా నిర్వహణ లో ఉన్నటువంటి మొట్టమొదటి వారసత్వ స్థలం గా ప్రసిద్ధి ని సంపాదించుకొంది. ఆయన మొఢేరా సూర్య దేవాలయం లో త్రీడీ ప్రొజెక్శన్ మేపింగు ను కూడా ప్రారంభించారు. దేవాలయం యొక్క చరిత్ర ను కళ్లకు కడుతూ సాగిన ఒక సాంస్కృతిక కార్యక్రమాన్ని కూడా ప్రధాన మంత్రి తిలకించారు.

ప్రధాన మంత్రి ఆలయ సందర్శన సందర్భం లో గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర పటేల్, పార్లమెంట్ సభ్యుడు శ్రీ సి.ఆర్. పాటిల్, గుజరాత్ ప్రభుత్వం లో మంత్రులు శ్రీ పూర్ణేశ్ బాయి మోదీ మరియు శ్రీ అర వింద్ బాయి రైయానీ లు కూడా ఆయన ను అనుసరించారు.

అంతక్రితం ఈ రోజు న, ప్రధాన మంత్రి గుజరాత్ లోని మెహసాణా పరిధి లో గల మొఢేరా లో 39 వందల కోట్లు రూపాయల పైచిలుకు విలువ కలిగిన అనేక ప్రాజెక్టుల కు శంకుస్థాపన చేసి వాటిని దేశ ప్రజల కు సమర్పించారు. భారతదేశం లో సౌర శక్తి తో నిరంతరాయ నిర్వహణ సదుపాయాన్ని కలిగివున్నటువంటి ఒకటో గ్రామం గా మొఢేరా నిలచిందని ప్రధాన మంత్రి ప్రకటించారు. శ్రీ నరేంద్ర మోదీ గుజరాత్ లోని మొఢేరా లో గల మొఢేశ్వరి మాత దేవాలయాన్ని కూడా సందర్శించి, అక్కడ దైవ దర్శనం మరియు పూజ కార్యక్రమాల లో పాలుపంచుకొన్నారు.

## పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ కె.శశాంక .



మహబూబాబాద్, అక్టోబర్ 10(నేటినిజం ప్రతినిధి): జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొత్త పెన్షన్ కార్డుల పంపిణీ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, అదేవిధంగా పోడు భూముల క్లైమ్ ల పరిశీలన ప్రక్రియపై మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ అన్నారు.

జిల్లా యాక్షన్ ప్లాన్ అనుసరించి 152 గ్రామపంచాయతీలోని 320 ఆవాసాలలో దాదాపు లక్ష 15 వేల ఎకరాల కుగాను సుమారు 36 వేల క్లైమ్ లు అందాయని, వీటి పరిశీలన ప్రక్రియను సెప్టెంబర్ 30 న ప్రారంభించి నవంబర్ 30 లోపు పూర్తి చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగిందని , తదనుగుణంగా జిల్లాలో సర్వే బృందాలు ప్రతిరోజు 20 నుండి 30 ఎకరాలు సర్వే పూర్తి చేయాలని, మండల స్పెషల్ ఆఫీసర్స్ తమ మండల బృందాలను సమన్వయపర్చి నిర్దేశిత కాలంలో ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 16 మండలాలకు సంబంధించి మండలానికి రెండు చొప్పున మోడల్ స్కూల్ ను ఎంపిక చేసి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ముగింపు దశలో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని, ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.

అదేవిధంగా అటవీ - రెవెన్యూ భూములకు సంబంధించిన వాటిపై సత్వర చర్యలు తీసుకొని పరిష్కార మార్గం చూపాలని నాయబ్ తాసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

స్వచ్ఛ సర్వేక్షన్ లో మహబూబాద్ జిల్లా జాతీయస్థాయిలో 19వ స్థానం సాధించడం, అదేవిధంగా జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలు ఉత్తమ ర్యాంకులు సాధించడం పట్ల అదనపు కలెక్టర్లను ,జిల్లా అధికారులను మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ నేషనల్ పంచాయతీ అవార్డులలో కూడా జిల్లాను ఉత్తమ స్థానంలో నిలపాలని కలెక్టర్ అన్నారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ నేషనల్ పంచాయతీ అవార్డ్స్ నామినేషన్స్ కోసం జిల్లాలోని ఉత్తమ పంచాయతీలకు సంబంధించిన డాక్యుమెంటేషన్ సంబంధిత శాఖల జిల్లా అధికారులు త్వరగా సమర్పించాలన్నారు.

అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## నాలుగు నెలలకే కుంగిన బెంగళూరు రోడ్డు '40 శాతం' కమీషన్ అంటూ విమర్శలు

బెంగళూరు, అక్టోబర్ 10: కర్ణాటక రాజధాని బెంగళూరులో నాలుగు నెలల కిందట ప్రారంభించిన సర్వీస్ రోడ్డు ఆదివారం కుంగిపోయింది. దీంతో '40 శాతం' కమీషన్ అంటూ ఆ రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తాయి. తూర్పు శివారు ప్రాంతాలను ఐటీ హబ్‌లోని ఇతర ప్రాంతాలకు కలిపేందుకు కుందనహళ్లి అండర్‌పాస్ నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగా వేసిన సర్వీస్ రోడ్డు ఆదివారం కుంగిపోయి గోతులమయంగా మారింది.

అయితే బీజేపీ ప్రభుత్వంలోని అవినీతే దీనికి కారణమంటూ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. కాంట్రాక్టర్ నుంచి '40 శాతం' కమీషన్ అంటూ సీఎం బొమ్మై సర్కార్‌పై కాంగ్రెస్ నాయకుడు నాగరాజు యాదవ్ మండిపడ్డారు. సంబంధిత కాంట్రాక్టర్‌తోపాటు ప్రభుత్వ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బెంగళూరు నగరానికి ప్రత్యేక మంత్రి కావాలని తాము డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. బెంగళూరు ఇంచార్జీ అయిన సీఎం బసవరాజ్ బొమ్మై ఆ బాధ్యతలు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆయన విమర్శించారు.

# నియోజకవర్గ అభివృద్దే దాసరి ఎజెండా.. ఆర్ఓబి కోసం 15 సార్లు వచ్చారు : మంత్రి వేముల



కరీంనగర్, అక్టోబర్ 10 (నేటినిజం ప్రతినిధి): పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్దే దాసరి మనోహర్ రెడ్డి ఎజెండా అని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన మంత్రి నందన గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఎప్పుడు నా దగ్గరికి వచ్చిన నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు కావాలని కోరుతుంటారన్నారు. కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి కోసం పట్టువదలని విక్రమార్కుడిలా 15 సార్లు తన వద్దకు వచ్చారన్నారు.

ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆరాటం చూసి ఆర్ఓబి ప్రాముఖ్యత తెలుసుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారన్నారు. ఎమ్మెల్యే ఎప్పుడు కలిసినా నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని వాటి ఎస్టిమేషన్లు పట్టుకొని వస్తుంటారన్నారు. అలాంటి ఎమ్మెల్యే ఉండటం పెద్దపల్లి ప్రజల అదృష్టమన్నారు. ఆర్ఓబి పనులను త్వరితగతిన పూర్తి చేస్తే దశాబ్దాల కాలంగా ప్రజల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.

# కేసీఆర్‌తోనే దేశ అభివృద్ధి సాధ్యం : టీఆర్ఎస్ డెన్మార్క్ శాఖ



హైదరాబాద్, అక్టోబర్ 10:: బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ప్రకటించింది టీఆర్ఎస్ డెన్మార్క్ శాఖ. ఈ సందర్భంగా టీఆర్ఎస్ డెన్మార్క్ శాఖ ఫౌండర్ శ్యామ్ ఆకుల మాట్లాడుతూ.. కేసీఆర్ ఏ కార్యక్రమం మొదలు పెట్టినా.. పూర్తిస్థాయిలో గ్రౌండ్ వర్క్ చేసిన తర్వాతే ప్రారంభిస్తారని పేర్కొన్నారు. కేసీఆర్‌తోనే ఈ దేశ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గుజరాత్ మోడల్ ఫెయిల్ అయిందన్నారు. ఇప్పుడు దేశానికి తెలంగాణ మోడల్ చూపించాల్సిన అవసరం ఉందన్నారు. దక్షిణాది నుంచి జాతీయ రాజకీయాల్లోకి అడుగు పెట్టబోతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జయ చందర్ గంట, జనరల్ సెక్రటరీ ప్రసాద్ రావు కలకుంట్ల, వైస్ ప్రెసిడెంట్ విశాల్ వెంకట్ శెట్టి ,రాజి రెడ్డి గడ్డం,చందు పల్లె, సురేష్ కట్ట, శ్రీనివాస్ బండారి, సాయి కృష్ణ మిల్కా, మహేష్ ఏలేటి, సునీల్ మహాజన్, గూడూరి నవీన్ పాల్గొన్నారు.

# పాఠశాలలో మౌళిక వసతులు కల్పించటమే ప్రభుత్వ ధ్యేయం... ఈదురు రాజేశ్వరి ఎంపిపి



మహబూబాబాద్, అక్టోబర్ 10(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండలంలోని చిట్యాల, గంట్లకుంట గ్రామాల పాఠశాలలో మన ఊరు - మన బడి ప్రోగ్రామ్ లో భాగంగా ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సహకారంతో మంజూరైన పనులను ప్రారంభించారు. చిట్యాలలోని ఎంపిపిఎస్ పాఠశాలలో ఎంపిపి ఈదురు రాజేశ్వరి, స్థానిక సర్పంచ్ రావుల శ్రీనివాస్ రెడ్డి తో కలిసి 6లక్షలు రూపాయలతో టాయిలెట్స్ కు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పించటమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. మన ఊరు మన బడి ప్రోగ్రామ్ ద్వారా బడుగు బలహీన వర్గాల పిల్లలకు మంచి నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని తెలిపారు. మండలం లో మన ఊరు మనబడి కింద్ర మంజూరు ఐనా ప్రహరీ గోడలు,డార్మెట్ మరియు టాయిలెట్స్ పనులను వెంటనే మొదలు పెట్టించాలని ఎఇఇ అశోక్ కు చూచించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య,జూనియర్ పంచాయతీ కార్యదర్శి రాజు, విద్యకమిటీ చైర్మన్ పోతుగంటి శ్రీశైలం, ప్రధానోపాధ్యాయులు వెంకన్న, నరేష్,వార్డు సభ్యులు ఈదురు మంజుల, నాయకులు ఆవుల కొమురల్లి,రాపోలు సుదర్శన్,దేశెట్టి నారాయణ,మొగులగాని హరీష్, వల్లపు పరమేష్, దేశెట్టి మహేష్,ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

గంట్ల కుంట గ్రామంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా మూడు లక్షల రూపాయలతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణముకు స్థానిక సర్పంచ్ చింతల భాస్కర్ శంకుస్థాపన చేశారు . ఈ కార్యక్రమంలో ఏఈ అశోక్, హెచ్ఎం శ్రీనివాసరావు, వార్డు సభ్యులు ముత్తినేని సోమయ్య ,స్కూల్ చైర్మన్ , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయమును దిగ్బంధనము చేసిన వీఆర్ఏలు



మహబూబాబాద్, అక్టోబర్ 10(నేటినిజం ప్రతినిధి): పెద్ద వంగర మండల కేంద్రములో విఆర్ఎ ల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 78వ రోజు నిరవధిక సమ్మెలో భాగముగా పెద్దవంగర తాసిల్దార్ కార్యాలయమును దిగ్బంధనము చేయడమైనది. ఇట్టి కార్యక్రమంలో పెద్దవంగర మండల వీఆర్ఏలు తోట వేణు కుమార్ ,రమణ బోయిన రవి ,జలగం సతీష్ ,చిలుకూరి వెంకన్న ,నేరటి రాకేష్, ఏనుగుతుల జ్యోతి ,చాట్ల వెంకటనారాయణ ,తులసి సోమయ్య ,ముద్ర బోయిన అంజయ్య, దుంపల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

## గందరగోళ పరిస్థితుల్ని ఎలా ఎదుర్కోవాలో చెప్పిన ఆనంద్ మహీంద్రా

హైదరాబాద్, అక్టోబర్ 10::ప్రముఖ పారిశ్రామిక వేత్త, మహీంద్రా గ్రూప్ సంస్థల ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా గురించి ప్రత్యేకమైన పరిచయం అవసరం లేదు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ.. తనకు నచ్చిన అంశాలను పోస్టు చేస్తుంటారు. తాజాగా 'మండే మోటివేషన్' పేరుతో ఓ వీడియోతో నెటిజన్ల ముందుకొచ్చారు. జీవితంలో గందరగోళ పరిస్థితులు ఎదురైనప్పుడు ఏ విధంగా వ్యవహరించాలో తెలిపే వీడియోను ట్విటర్‌లో పంచుకున్నారు.

"ప్రకృతి మనకు సరికొత్త పాఠాలు నేర్పడంలో ఎప్పుడూ విఫలం కాదు. మీ జీవితంలో ఎదురయ్యే సంక్లిష్ట పరిస్థితుల్ని ఎలా ఎదుర్కొంటారు..? మీ వృత్తి ఏదైనా కావొచ్చు, గాలులు మిమ్మల్ని వేగంగా తాకినప్పుడు.. రెక్కలు చాచి ఎగిరేందుకు సిద్ధంగా ఉండండి. ఆలోచనలు స్థిరంగా ఉండేలా చూసుకోండి. సునిశిత దృష్టితో గమనించండి" అంటూ పక్షికి సంబంధించిన వీడియోను పంచుకున్నారు. ఈ వీడియోలో గాలులకు పక్షి రెక్కల్ని ఆడిస్తూ.. తలను మాత్రం స్థిరంగా ఉంచినట్లు కనిపిస్తోంది. దీనిపై నెటిజన్లు పలు విధాలుగా కామెంట్లు పెడుతున్నారు.

## ఈ నెల 8వ తేదీ వరకు ప్రత్యక్ష పన్ను వసూళ్లలో 23.8 శాతం వృద్ధి

న్యూఢిల్లీ, అక్టోబర్ 10:: ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ నెల 8వ తేదీ వరకు (అక్టోబర్ 8, 2022) వరకు ప్రత్యక్ష పన్ను వసూళ్ల తాత్కాలిక గణాంకాలు స్థిరమైన వృద్ధిని నమోదు చేస్తు వస్తున్నాయి. అక్టోబర్ 8, 2022 వరకు ప్రత్యక్ష పన్ను స్థూల వసూళు రూ. 8.98 లక్షల కోట్లుగా నమోద అయ్యాయి, ఇది గత సంవత్సరం ఇదే కాలానికి సంబంధించిన స్థూల వసూళ్ల కంటే ఇది 23.8 శాతం మేర అధికం. ప్రత్యక్ష పన్ను వసూళ్లు, రీఫండ్‌ల నికరం రూ.7.45 లక్షల కోట్లు, ఇది గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే నికర వసూళ్ల కంటే 16.3% ఎక్కువ. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్రత్యక్ష పన్నుల మొత్తం వసూళ్లు బడ్జెట్ అంచనాలలో 52.46 శాతానికి సమానము. ఇప్పటి వరకు స్థూల ఆదాయ సేకరణల పరంగా కార్పొరేట్ ఆదాయపు పన్ను (సీఐటీ) మరియు వ్యక్తిగత ఆదాయపు పన్ను (పీఐటీ) వృద్ధి రేటు విషయానికి వస్తే.. సీఐటీ వృద్ధి రేటు 16.73 శాతం కాగా, పీఐటీ (ఎస్‌టీటీతో సహా) 32.30 శాతం. వాపసుల సర్దుబాటు తర్వాత సీఐటీ నికర వృద్ధి 16.29 శాతం మరియు పీఐటీలో 17.35 శాతం (పీఐటీ మాత్రమే)/16.25% (ఎస్‌టీటీతో సహా పీఐటీ). 1 ఏప్రిల్, 2022 నుండి అక్టోబర్ 8, 2022 మధ్య కాలంలో రూ.1.53 లక్షల కోట్ల రీఫండ్‌లు జారీ చేయబడ్డాయి, ఇది అంతకు ముందు సంవత్సరం ఇదే కాలంలో జారీ చేయబడిన రీఫండ్‌ల కంటే 81.0 శాతం అధికం.

## గుజరాత్‌లోని మొఢేరాలో గల మొఢేశ్వరి మాత దేవాలయంలో దర్శనం మరియు పూజా కార్యక్రమాలలో పాలుపంచుకొన్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 10:: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గుజరాత్ లోని మొఢేరా లో నెలకొన్న మొఢేశ్వరి మాత దేవాలయాన్ని ఈరోజు న సందర్శించి, అక్కడ జరిగిన దైవ దర్శనం మరియు పూజ కార్యక్రమాల లో పాలుపంచుకొన్నారు. ప్రధాన మంత్రి ఆలయానికి చేరుకొన్న సందర్భం లో ఆయన ను సత్కరించడం జరిగింది. శ్రీ నరేంద్ర మోదీ గర్భగుడి లో గల మొఢేశ్వరి మాత విగ్రహం సమక్షం లో శిరస్సు ను వంచి ప్రార్థనలు జరిపి, దేవి నుండి ఆశీర్వాదాల ను ముకుళిత హస్తాల తో స్వీకరించారు.

ప్రధాన మంత్రి వెంట గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర పటేల్ తో పాటు పార్లమెంట్ సభ్యుడు శ్రీ సి.ఆర్. పాటిల్ కూడా ఉన్నారు.

అంతక్రితం ఈ రోజు న, ప్రధాన మంత్రి గుజరాత్ లోని మెహసాణా పరిధి లో గల మొఢేరా లో 39 వందల కోట్లు రూపాయల పైచిలుకు విలువ కలిగిన అనేక ప్రాజెక్టుల కు శంకుస్థాపన చేసి వాటిని దేశ ప్రజల కు సమర్పించారు. భారతదేశం లో సౌర శక్తి తో నిరంతరాయ నిర్వహణ సదుపాయాన్ని కలిగివున్నటువంటి ఒకటో గ్రామం గా మొఢేరా నిలచిందని ప్రధాన మంత్రి ప్రకటించారు.

## స్విస్ బ్యాంకులో ఖాతా.. నాలుగోసారి భారతీయుల డేటా రిలీజ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 10:: భారత జాతీయుల, సంస్థలకు చెందిన స్విస్ బ్యాంకు(ాలితిబబ ఎజీనిని జీఇఇనీబీనిబి టవబిజీతిశ్రీబ) వివరాలు మరికొన్ని రిలీజ్ అయ్యాయి. స్విట్జర్లాండ్‌తో ఉన్న ఆటోమెటిక్ సమాచార మార్పిడిలో భాగంగా తాజాగా నాలుగవ సెట్ వివరాలు భారత్‌కు అందాయి. ఈ ఒప్పందం ప్రకారం ఇప్పటి వరకు 101 దేశాలకు చెందిన 34 లక్షల ఫైనాన్షియల్ అకౌంట్స్ వివరాలను స్విస్ అధికారులు రిలీజ్ చేశారు. అయితే 4వ సెట్‌లో భాగంగా భారత్‌కు చెందిన వందలాది మంది ఫైనాన్షియల్ అకౌంట్ల వివరాలను అందజేసినట్లు అధికారులు చెప్పారు. కొందరు వ్యక్తులు, కార్పొరేట్లు, ట్రస్టీలకు మల్టిపుల్ అకౌంట్లు ఉన్నట్లు తెలుస్తోంది.

స్విస్ బ్యాంకులో ఖాతా ఉన్న భారతీయుల రహస్య సమాచారన్ని మాత్రం వెల్లడించలేదు. కానీ ఆ డేటాతో పన్ను ఎగవేత కేసులను పరిశీలించనున్నట్లు తెలుస్తోంది. మనీ ల్యాండరింగ్, టెర్రర్ ఫండింగ్ కేసుల్ని కూడా ఆ స్విస్ డేటాతో చెక్ చేయనున్నారు. స్విస్‌కు చెందిన ఫెడరల్ ట్యాక్స్ అడ్మినిస్ట్రేషన్ కొత్త జాబితాకు చెందిన వివరాలను ప్రకటించింది. అల్బేనియా, బ్రూనై దరుసలాం, నైజీరియా, పెరూ, టర్కీ లాంటి దేశాలు కూడా కొత్త లిస్టులో కలిశాయి. గత నెలలో స్విస్ తన వద్ద ఉన్న సమాచారాన్ని భారత్‌కు అందజేసింది. మళ్లీ సెప్టెంబర్ 2023లో కొత్త ఇన్ఫర్మేషన్‌ను రిలీజ్ చేయనున్నారు.

ఆటోమెటిక్ ఎక్స్‌చేంజ్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ (ఏఈఓఐ) ఒప్పందం ప్రకారం 2019 సెప్టెంబర్‌లో తొలిసారి భారత్‌కు స్విస్ అకౌంట్ల సమాచారం చేరింది. ఆ సంవత్సరం 75 దేశాలకు ఇన్ఫర్మేషన్ అందింది. గత ఏడాది 86 దేశాలకు ఆ సమాచారం చేరవేశారు. ఏఈఓఐ ఇచ్చిన సమాచారం ప్రకారమే.. భారత్‌లో పన్ను ఎగవేతదారులపై ప్రభుత్వం కొరఢా విసిరినట్లు అర్థమవుతోంది.



# ఎంఐఎం అధినేత.. ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి.. గులాం అహ్మద్ ఆత్మీయ సత్కారం..





కరీంనగర్, అక్టోబర్ 10 (నేటినిజం ప్రతినిధి): ఎంఐఎం అధినేత.. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి..ఎంఐఎం కరీంనగర్ నగర అధ్యక్షుడు.. తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయం దారుస్సలాంలో పులమాలతో ఆత్మీయ సత్కారం చేశారు. దారుస్సలాం లో గత రెండు రోజుల నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలకు చెందిన పార్టీ జిల్లాల అధ్యక్షులు..కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు, క్రియాశీలక కార్యకర్తలతో పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని అధినేత అసదుద్దీన్ ఒవైసీ అధ్యక్షతన విజయవంతంగా నిర్వహించినందుకు గులాం అహ్మద్ హుస్సేన్ సన్మానించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ పార్టీని బూత్, డివిజన్ స్థాయిలో బలోపేతం చేయాడానికి ప్రతి ఎంఐఎం ప్రజా ప్రతినిధధి, నాయకుడు, కార్యకర్త కంకనబద్ధులై కృషి చేయాలని పిలుపునిచ్చారన్నారు. ప్రజల, కష్ట సుఖాల్లో పాలుపంచుకోవాలని, ఎంఐఎం కార్యకర్తలుగా ఎల్లవేళలా ప్రజల ఇబ్బందుల్లో తోడ్పాటు అందించాలని, ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని, అవకాశాన్ని అల్లాహ్ ఎంఐఎం పార్టీ కార్యకర్తలకు కల్పించడాని, ఇట్టి సదవకాశాన్నీ సద్వినియోగం చేసుకుంటూ పుణ్య ఫలాలు పొందాలని సూచించారు. పార్టీ ప్రజా ప్రతినిధులు అవినీతి, అక్రమాలకు పాల్పడవద్దని, ఎలాంటి అనైతిక రాజకీయాలకు పాల్పడవద్దని దిశానిర్దేశం చేశారు. పార్టీలో వర్గ విభేదాలకు తావులేకుండా, పార్టీ కార్యకర్తలపై చిన్నచూపు చూడవద్దని, కించపరిచే విధంగా మాట్లాడవద్దని హితువు పలికారు. ఇలాంటి ఘటనలకు పాల్పడినట్లు తనకు జిల్లాల నుంచి సమాచారం వస్తే, పార్టీలో ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులపై ఉన్నతస్థాయి సమీక్ష



హైదరాబాద్, అక్టోబర్ 10::ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పెండింగ్‌లో వున్న సాగునీటి ప్రాజెక్ట్ పనులను సత్వరం పూర్తి చేయాలని, రెండో దశలో కొత్త చెక్ డ్యాంల నిర్మాణానికి సంబంధించి నియోజకవర్గాల వారీగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని? నీటిపారుదల శాఖ అధికారులను అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆదేశించారు.

సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్ట్ పనుల పురోగతిపై ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎమ్మెల్యేలు జోగురామన్న, రాథోడ్ బాపురావు, విఠల్ రెడ్డి, రేఖా శ్యాంనాయక్, కోనేరు కోనప్ప, దుర్గం చిన్నయ్య, నీటి పారుదల శాఖ స్పెషల్ సీఎస్ రజత్ కుమార్, సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్, ఈఎన్‌సీ మురళీధర్, ఆదిలాబాద్ సీఈ టి శ్రీనివాస్, మంచిర్యాల సీఈ జి శ్రీనివాస్ రెడ్డి, సీఎం ఓఎస్డీ శ్రీధర్ దేశ్ పాండే, ఇతర నీటిపారుదల శాఖ అధికారులతో సోమవారం అరణ్య భవన్‌లో మంత్రి సమీక్ష నిర్వహించారు.

తమ నియోజకవర్గంలోని సాగునీటి అవసరాలు, చేపట్టాల్సిన పనులపై ప్రజాప్రతినిధులు సమావేశంలో వివరించారు. ప్రధానంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పుష్కలంగా నీటి వనరులు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవడానికి సీఎం కేసీఆర్ పలు ప్రాజెక్ట్ లు, బ్యారేజీలు, లిఫ్ట్ ఇరిగేషన్, చెక్ డ్యాంల నిర్మాణానికి పెద్ద పీట వేశారని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. వాగులు, వంకలపై రెండవ దశలో మరిన్ని చెక్ డ్యాంలు నిర్మించాల్సిన అవసరం ఉందని ప్రజాప్రతినిధులు కోరారు. నియోజకవర్గాల వారీగా చెక్ డ్యాంల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా నివేదిక సమర్పించి, నవంబర్ లేదా డిసెంబర్ వరకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రాజెక్ట్ లు, బ్యారేజీలు, చెక్ డ్యాంల నిర్మాణం ప్యాకేజీ 27, 28 పనులు పూర్తయితే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, భూగర్భ జలాలూ పెరుగుతాయని మంత్రి తెలిపారు.

చనాక- కొరాట, ప్రాణహిత, నీల్వాయి, జగన్నాథపూర్, కుమ్రం భీం, వార్ధా, కుఫ్టీ ప్రాజెక్ట్ లు, చెన్నూర్, , లక్ష్మింపూర్ లిఫ్ట్ ఇరిగేషన్, ప్యాకేజీ 27 డ 28, సదర్మాట్ బ్యారేజీ, కడెం డ్యాంకు కొత్త గేట్ల బిగింపు, గోదావరి పరివాహక వరద ముంపు ప్రాంతాల్లో కరకట్టల (ప్రొటెక్షన్ వాల్ ) నిర్మాణాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. పంపుహౌజులు, లిఫ్టులు, కాల్వల నిర్మాణ పురోగతి, అటవీ అనుమతులు గురించి అధికారులు వివరించారు. లక్ష్మింపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు సంబంధించి అటవీ అనుమతుల ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు.

### వరద ముంపు ప్రాంతాల్లో కరకట్టల నిర్మాణం

భారీ వర్షాల వల్ల భైంసా పట్టణం, నిర్మల్ నియోజకవర్గం, మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్, సిర్పూర్ కాగజ్ నగర్ నియోజక వర్గంలోని కొన్ని ప్రాంతాలు ముంపుకు గురవుతున్నా యని, వరద ప్రభావిత ప్రాంతాల్లో శాశ్వత రక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిదులు అభిప్రాయపడ్డారు. దీనికి సంబంధించి సమగ్ర అధ్యాయనం చేసి భద్రచలం తరహాలో వరద ముంపు ప్రాంతాల్లో కరకట్టల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

### వార్ధా బ్యారేజీ నిర్మాణానికి డీపీఆర్ సిద్ధం చేయాలి

వార్ధా నదిపై బ్యారేజ్ నిర్మాణం కోసం డీపీఆర్ ను తయారు చేసి అక్టోబర్ నెల చివరి నాటికి నీటిపారుదల శాఖ అధికారులకు సమర్పించాలని వాప్కోస్ (చింఖ అూ) కన్సల్టెన్సీని మంత్రి ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో భాగంగా చేపట్టిన ప్యాకేజీ 28 లో పనులను పూర్తి చేయడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ఆ పాత కాంట్రాక్టర్ ను తొలగించి, రివర్స్ టెండర్ నిర్వహించి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, కాల్వలపై వంతెనలు నిర్మించాలని ముధోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి కోరారు.

దీనికి సంబంధించి ఫైల్ ప్రభుత్వ పరిశీలనలో ఉందని, సాధ్యమైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేసి పనులు ప్రారంభమ్యేలా చూస్తామని అధికారులు వివరించారు. సిర్పూర్ నియోజకవర్గంలో పెద్దవాగు పొంగిపోర్లుతుండటంతో రాకపోకలు స్తంభించి ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అవసరం ఉన్న చోట వంతెనలు నిర్మించాలని ఎమ్మెల్యే కొనేరు కోనప్ప కోరారు.

# మునుగోడు ప్రచారంలో ఖమ్మం నాయకులు



ఖమ్మం, అక్టోబర్ 10 (నేటినిజం ప్రతినిధి): సిపిఐ, సిపిఎం పార్టీ బలపరిచిన మునుగోడు నియోజకవర్గ తెరాస పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయం కోసం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం మునుగోడు నియోజకవర్గంలోనీ కొరటికల్, దుబ్బకాల్వ గ్రామాలలో ప్రచారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డితోపాటు మంత్రి జగదీష్ రెడ్డి, నల్గొండ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, ఖమ్మం ప్రజా ప్రతినిధులు సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, సిటీ లైబ్రరీ చైర్మన్ ఆశ్రిఫ్, కార్పొరేటర్లు జ్యోతి రెడ్డి, రాపర్తి శరత్, సీనియర్ నాయకులు అల్లు అంజిరెడ్డి, బిక్కసాని జస్వంత్, కన్నం ప్రసన్న కృష్ణ, పాకాలపాటి శేషగిరి, గజ్జల వెంకన్న, మహమ్మద్ ఇషాక్, భూక్యా భాషా, సురేష్, దేవర వెంకన్న, మిట్టపల్లిరవి, ఎర్రఅప్పారావు, వీరభద్రం, ప్రసాద్, బోజెడ్ల రామ్మోహన్, టిఆర్ఎస్కెవి కార్మిక విభాగం నాయకులు పాల్వంచ కృష్ణ, పాషా, జానీ, మరియు మునుగోడు నియోజకవర్గం, కొరటికల్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు, సిపిఐ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ములాయం పార్థివదేహానికి యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ నివాళి



లక్నో, అక్టోబర్ 10: ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్.. యూపీ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాది పార్టీ అధినేత ములాయం సింగ్ యాదవ్ పార్థివదేహానికి నివాళులర్పించారు. ములాయం భౌతికకాయంపై పుష్పగుచ్ఛాన్నుంచి అంజలి ఘటించారు. అనంతరం ములాయం తనయుడు, యూపీ మరో మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్‌ను ఓదార్చారు.

ములాయం పార్థివదేహం ఆయన స్వగ్రామం సాయ్‌ఫాయ్‌కి చేరుకోకముందే యోగీ ఆదిత్యనాథ్ అక్కడికి వెళ్లారు. పార్టీవదేహం ఇంటికి చేరగానే పుష్పాంజలి ఘటించారు. అంతకుముందు ములాయం మరణవార్త తెలియగానే యోగీ ఆదిత్యానాథ్ తీవ్రగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఆయన అంత్యక్రియలను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహిస్తామని ప్రకటించారు.

# ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ముఖ్యమంత్రి కార్యక్రమాలు అమలు

## -టీఆర్ఎస్ పారీ పటణ అధ్యక్షుడు పుల్కం రాజు



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 10 (నేటినిజం ప్రతినిధి): ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కార్యక్రమాలను రూపకల్పన చేసి, అమలు చేస్తున్నారని వేములవాడ టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు అన్నారు .సోమవారంవేములవాడ పట్టణంలో సంగీత నిలయంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు ఆధ్వర్యంలో8 మంది లబ్ధిదారులకు 3 లక్షల 10 వేలా రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు మాట్లాడుతూ శాసన సభ్యులు రమేశ్ బాబు నాయకత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మంది పేదలకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడే పేద కుటుంబాలు ముఖ్యమంత్రి సహాయ నిధి జరుగుతుందని అన్నారు ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్లర్ల మారంకుమార్,బింగి మాహేష్,రూరల్ మాజీ సెస్ రామతీర్థపు రాజు, కోఆప్షన్ సభ్యులు బాబున్,నాయకులు గూడూరు మధు, రూరల్ మండలం అధ్యక్షుడు గోస్కుల రవి, ఇబ్రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# మలేషియా పార్లమెంట్‌ను రద్దుచేసిన ప్రధాని.. ముందస్తు ఎన్నికలకు పిలుపు

న్యూఢిల్లీ, అక్టోబర్ 10:: మలేషియాలో రాజకీయ పరిణామాలు ఒక్కసారిగా మారిపోయాయి. ఆ దేశ ప్రధాని ఇస్మాయిల్ సబ్రి యాకూబ్ పార్లమెంట్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం సాయంత్రం దేశ ప్రజలను ఉద్దేశించి టీవీలో ప్రత్యేక ప్రసంగం చేసిన ప్రధాని.. పార్లమెంట్‌ను రద్దు చేస్తున్నానని చెప్పారు. అదేవిధంగా 60 రోజుల్లో ముందస్తు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.

అధికార యునైటెడ్ మలేయ్స్ నేషనల్ ఆర్గనైజేషన్ (ఒఒఔా) అధ్యక్షుడు జాహిద్ హమిడి ఈ ఏడాది ప్రారంభం నుంచి అవకాశం వచ్చినప్పుడల్లా దేశంలో సాధ్యమైనంత త్వరలో ఎన్నికలు జరగాలని అంటు న్నారు. దాంతో పార్టీలోని జాహిద్ మద్దతుదారులంతా పార్లమెంట్‌ను రద్దు చేయాలని ప్రధాని ఇస్మాయిల్ సబ్రిపై ఒత్తిడి చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో ప్రధాని ఇస్మాయిల్ సబ్రి ఇవాళ పార్లమెంట్‌ను రద్దు చేశారు. ఒఒఔా అనేది మలేషియాలోని ఒక రాజకీయ పార్టీ. ప్రస్తుతం మలేషియా సంకీర్ణ సర్కారులో ఒఒఔా అతిపెద్ద పార్టీగా ఉన్నది. అయితే తాజా రాజకీయ పరిణామాలపై మలేషియా రాజు సుల్తాన్ అబ్దుల్లా అహ్మద్ షా అసంతృప్తి వ్యక్తం చేశారని రాజభవనం ఒక ప్రకటనలో తెలిపింది.

# మోదీ జీ..! ఇదేం దుర్నీతి.. ఒక్క గుజరాత్‌కే రూ. 80 వేల కోట్లా..?

హైదరాబాద్, అక్టోబర్ 10:: ప్రధాని నరేంద్ర మోదీపై రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయిన్‌పల్లి వినోద్ కుమార్ ధ్వజమెత్తారు. ఆరు నెలల కాలంలో సుమారు రూ. 80,000 కోట్ల దేశ సంపదను ఒక్క గుజరాత్ రాష్ట్రానికే తరలించారని, మోదీ విధానాలు కోపరేటివ్ ఫెడరలిజం స్ఫూర్తికి తూట్లు పొడిచే విధంగా ఉన్నాయని వినోద్ కుమార్ మండిపడ్డారు. భారతదేశం అంటే ఒక్క గుజరాత్ రాష్ట్రమే అన్న విధంగా ప్రధాని వ్యహరిస్తున్నారని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు గొడ్డలి పెట్టు వంటిదని పేర్కొన్నారు. ఇదేనా.. మీ కోపరేటివ్ ఫెడరలిజం నీతి..? అని వినోద్ కుమార్ ప్రశ్నించారు.

దేశంలో 28 రాష్ట్రాలు ఉంటే.. కేవలం ఒక్క గుజరాత్ రాష్ట్రానికే వేలాది కోట్ల రూపాయలు తరలించడం ఎంత వరకు సమంజసం అని వినోద్ కుమార్ ప్రధాని మోదీని సూటిగా ప్రశ్నించారు. వచ్చే డిసెంబర్ నెలలో గుజరాత్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో దేశ సంపదను ఒక్క గుజరాత్ రాష్ట్రానికే తరలించడం ఎంత వరకు సబబు అని వినోద్ కుమార్ అడిగారు. దేశంలోని ఇతర రాష్ట్రాలకు నిధులు మంజూరు చేసే విషయం గురించి ప్రధాని మోదీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విపక్ష పార్టీల పాలనలోని రాష్ట్రాలను పూర్తిగా విస్మరిస్తోందని, అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తోందని వినోద్ కుమార్ దుయ్యబట్టారు.

### స్వశక్తితో తెలంగాణ ముందుకు దూసుకెళ్తోంది..

కేంద్ర ప్రభుత్వ సహకారం లేకపోయినప్పటికీ.. నరేంద్ర మోదీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు నిధులు ఇవ్వకపోయినప్పటికీ.. తెలంగాణ రాష్ట్రం అనేక రంగాల్లో స్వశక్తితో ముందుకు దూసుకెళ్తుందని వినోద్ కుమార్ తెలిపారు. బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోయినా.. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకున్నా.. ఇతరత్రా సహకారం అందించకున్నా.. స్వశక్తితో తెలంగాణ రాష్ట్రం ముందుకు దూసుకెళ్తున్నదని వినోద్ కుమార్ స్పష్టం చేశారు.

# ప్రజాదివాస్‌లో ప్రజల వద్ద నుండి 09 ఫిర్యాదులు స్వీకరణ-జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 10 (నేటినిజం ప్రతినిధి): జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివస్ లో ప్రజల వద్ద నుండి 09 ఫిర్యాదులు స్వీకరించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డేమాట్లాడుతూ అని ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుంటామని,బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఫిర్యాదులు పెన్డింగ్ ఫిర్యాదు దారులతో నేరుగా మాట్లాడి చట్టప్రకారం సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది అన్నారు.సివిల్ సమస్యలను కోర్టులో పరిష్కరించుకోవాలని సూచించడం జరిగింది అని అన్నారు.భూమిని నమోదు చేయమని లేదా పౌర వివాదాలకు పాల్పడాలని మరియు పరిష్కారాలు చేయమని పౌరులను ఎవరైనా బెదిరిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటాము మరియు ఇలాంటి సంఘటనలకు సంబంధించి ప్రజలు మా కార్యాలయానికి వచ్చి పిర్యాదు చేయవచ్చు అని అన్నారు..సివిల్ తగాధల్లో ఏ అధికారి కూడా తలదూర్చకుడదని ఏ అధికారి ఐన సివిల్ తగాధల్లో ఇబ్బందికి గురిచేస్తే నేరు గా జిల్లా పోలీస్ కార్యాలయంలో పిర్యాదు చేయవచ్చు అని ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ లు బి.సత్య ప్రసాద్, ఎన్. ఖీమ్యా నాయక్



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 10 (నేటినిజం ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లు బి.సత్య ప్రసాద్, ఎన్.ఖీమ్యా నాయక్ లు జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.అనంతరం వారు మాట్లాడుతూప్రజావాణి సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు. పెండింగ్ అర్జీలపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అన్నింటినీ పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణిలో భూ సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చే ఫిర్యాదులు, వినతులపై

రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి పరిష్కారం చూపాలన్నారు. వీటితో పాటు భూ సమస్యల పరిష్కారం కోసం నేరుగా ధరణికి వచ్చే దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ చూపి పరిష్కరించాలన్నారు.కాగా ఈరోజు ప్రజావాణికి మొత్తం 47 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి టి.శ్రీనివాస రావు, వేములవాడ ఆర్డీఓ పవన్ కుమార్, జిల్లా అధికారులు, పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.